నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com



హైదరాబాద్ | శుక్రవారం 7-5-2021 | RNI No.52865/93·Postal No\.H/SD/258/2020-2022 | ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 | సంపుటి :27 | సంచిక: 231 | పేజీలు: 4 | వెల: రూ.1/-

కరోనాపై సీఎం కేసీఆర్ దండయాత్ర!

హైదరాబాద్ , మే 6: కరోనా నుంచి పూర్తిగా కోలుకున్న ముఖ్యమంత్రి కేసీఆర్ ఇవాళ ప్రగతి భవన్ చేరుకున్నారు. కరోనా నివారణ చర్యలు, ఇతర అంశాలపై ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించనున్నట్టు తెలుస్తోంది. ఏప్రిల్ 19న సీఎం కేసీఆర్ కరోనా బారినపడ్డారు. స్వల్ప లక్షణాలుండటంతో వైద్యుల సూచన మేరకు ఆయన గజ్వేల్‌లోని తన వ్యవసాయ క్షేత్రంలో ఐసోలేషన్‌లో ఉన్నారు. రెండు రోజుల క్రితం సీఎం కేసీఆర్ కరోనా నుంచి పూర్తిగా కోలుకున్నట్టు ఆయన వ్యక్తిగత వైద్యుడు ఎంవీ రావు ప్రకటించారు. ఈ నేపథ్యంలో 21 రోజుల తర్వాత సీఎం కేసీఆర్ ప్రగతి భవన్‌కు చేరుకున్నారు.

మరోవైపు సీఎం కేసీఆర్ హైదరాబాద్ రావడంతో కరోనాపై ఉన్నతాధికారులతో సమావేశం నిర్వహించే అవకాశం ఉంది. రాష్ట్రంలో కరోనా తాజా పరిస్థితి, వ్యాక్సినేషన్ తదితర అంశాలపై సీఎం అధికారులతో చర్చించనున్నారు. ఈటల రాజేందర్ నుండి వైద్య ఆరోగ్యశాఖను తనకు బదాలాయించుకున్న సీఎం కేసీఆర్ మొదటిసారి అధికారికంగా సమీక్ష నిర్వహించనున్నారు. అయితే కరోనాపై హైకోర్టు సిరియస్ అవుతున్న నేపథ్యంలోనే కరోనా కట్టడికి తీసుకోవాల్సిన చర్యల తోపాటు వారంతపు లాక్ డౌన్‌పై కూడ చర్చించనున్నట్టు సమాచారం.

కాగా, సీఎం కేసీఆర్ కి ఆయన వ్యక్తిగత వైద్యుడు ఎంవీరావు ఆధ్వర్యంలోని

వైద్య బృందం మంగళవారం (మే4) కొవిడ్ పరీక్షలు నిర్వహించింది. ర్యాపిడ్ యాంటిజెన్ తోపాటు ఆర్టీపీసీఆర్ పరీక్షల్లో నెగెటివ్ వచ్చింది. రక్తపరీక్షల రిపోర్టులు కూడా సాధారణంగా ఉన్నట్టు తేలింది. దీంతో సీఎం కేసీఆర్ కరోనా నుంచి పూర్తిగా కోలుకొన్నట్టు వైద్యులు నిర్ధారించారు.

వ్యాక్సినేషన్ ప్రక్రియ ముమ్మరం : ప్రధాని మోదీ

న్యూఢిల్లీ, మే 6: : భారత్ లో కరోనా వైరస్ కేసులు వేగంగా వ్యాప్తి చెందుతున్న నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోదీ గురువారం రాష్ట్రాలు, జిల్లాల వారీగా కొవిడ్-19 పరిస్థితిపై సమీక్షించారు. కొవిడ్-19 సెకండ్ వేవ్ విరుచుకుపడుతున్నందున దేశవ్యాప్తంగా వ్యాక్సినేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. వ్యాక్సినేషన్ ప్రక్రియ జోరు తగ్గకుండా రాష్ట్రాలు చర్యలు చేపట్టాలని కోరారు. లాక్ డౌన్ లు అమల్లో ఉన్నా ప్రజలు వ్యాక్సిన్ వేసుకునేందుకు వెనకాడరాదని, వ్యాక్సినేషన్ డ్యూటీలో ఉన్న ఆరోగ్య సిబ్బందిని వేరే విధులకు మళ్లించరాదని సూచించారు. ఆరోగ్య మౌలిక సదుపాయాలను మెరుగుపరిచేందుకు రాష్ట్రాలకు సహకరించాలని అధికారులు, కేంద్ర మంత్రులను కోరారు. 12 రాష్ట్రాల్లో లక్షకు పైగా యాక్టివ్ కేసులున్నాయని ప్రధానికి అధికారులు వివరించారు. కరోనా తీవ్రత ఎక్కువగా ఉన్న జిల్లాల వివరాలను నివేదించారు. కరోనా చికిత్సలో ఉపయోగించే మందుల లభ్యతను ప్రధాని సమీక్షించారు. రెమ్డిసివిర్ సహా కరోనా ఔషధాల ఉత్పత్తిని పెంచినట్టు అధికారులు ప్రధానికి వివరించారు.

తెలంగాణ ఒక ఆత్మీయున్ని కోల్పోయింది : బి. వినోద్ కుమార్

హైదరాబాద్ , మే 6: కేంద్రంలో పలు దఫాలుగా మంత్రిగా పనిచేసిన రాష్ట్రీయ లోక్‌దళ్ అధ్యక్షులు చౌదరి అజిత్ సింగ్ మృతితో తెలంగాణ ఒక ఆత్మీయున్ని కోల్పోయిందని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బి.వినోద్‌కుమార్ అన్నారు. అజిత్‌సింగ్ మరణంపై వినోద్‌కుమార్ ట్విట్టర్ ద్వారా స్పందించారు. తెలంగాణ స్వరాష్ట్ర ఉద్యమానికి అండగా నిలిచిన అజిత్ సింగ్ ప్రస్తుత ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుకు, తనకు అత్యంత సన్నిహితులన్నారు. మాజీ ఉప ప్రధాని చౌదరి చరణ్ సింగ్ కుమారుడైన అజిత్ సింగ్ ఉత్తరప్రదేశ్ రాష్ట్ర విభజన కోసం హరిత ప్రదేశ్ ఉద్యమాన్ని ఉధృతంగా నడిపించిన ఘనులన్నారు. అజిత్ సింగ్ మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలుపుతున్నట్లు పేర్కొన్నారు.

రాష్ట్రీయ లోక్‌దళ్(ఆర్ఎల్డీ) అధ్యక్షుడు చౌదరి అజిత్ సింగ్(82) కరోనాతో కన్నుమూసిన సంగతి తెలిసిందే. ఏప్రిల్ 22న ఆయన కరోనా బారినపడ్డారు. అప్పటినుంచి గురుగ్రామ్‌లోని మేదాంత దవాఖానలో చికిత్స పొందుతున్నారు. అయితే ఊపిరితిత్తులలో ఇన్‌ఫెక్షన్ కారణంగా మంగళవారం రాత్రి ఆయన పరిస్థితి ఆందోళనకరంగా మారింది. పరిస్థితి విషమించడంతో గురువారం తెల్లవారుజామున తుది శ్వాసవిడిచారు.

స్వల్ప లక్షణాలున్నా కొవిడ్ టెస్టు చేయించుకోవాలి : సీఎస్ సోమేశ్ కుమార్

హైదరాబాద్ , మే 6: రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో కొనసాగుతోన్న ర్యాపిడ్ ఫీవర్ సర్వేను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. బొగ్గులకుంట అర్బన్ హెల్త్ సెంటర్‌లో కొవిడ్ కౌన్సెలింగ్ సెంటర్‌ను పరిశీలించారు. జ్వరం లక్షణాలతో వచ్చిన వారికి అందిస్తున్న మందులను పరిశీలించారు.

ఈ సందర్భంగా సీఎస్ సోమేశ్ కుమార్ మాట్లాడుతూ.. స్వల్ప జ్వరం లక్షణాలున్న వారు వెంటనే సమీపంలోని ఆస్పత్రుల్లో కొవిడ్ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. అనంతరం వైద్యులు ఇచ్చే మందులను తప్పనిసరిగా వాడాలని చెప్పారు. ప్రతి ఒక్కరూ విధిగా మాస్కు ధరించాలని ఆయన ఆదేశించారు. సీఎస్‌తో పాటు హెల్త్ సెక్రటరీ రిజ్వి, జీహెచ్ఎంసీ కమిషనర్ లోకేష్ కుమార్, హెల్త్ డైరెక్టర్ శ్రీనివాస్ రావు, జోనల్ కమిషనర్ ప్రావీణ్యతో పాటు పలువురు ఉన్నారు.

జీహెచ్ఎంసీలో హోం ఐసోలేషన్ కిట్లు.. సంప్రదించాల్సిన నంబర్ ఇదే..

హైదరాబాద్ , మే 6: హైదరాబాద్ పరిధిలో కరోనా నియంత్రణకు జీహెచ్ఎంసీ అధికారులు పటిష్ట చర్యలు తీసుకుంటున్నారు. వైరస్ వ్యాప్తిని అరికట్టేందుకు కరోనా పాజిటివ్ బాధితులకు హోం ఐసోలేషన్ కిట్లు పంపిణీ చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు లక్ష హోం ఐసోలేషన్ కిట్లను జీహెచ్ఎంసీ కొనుగోలు చేసింది. జీహెచ్ఎంసీ జోన్లు, సర్కిళ్ల వారీగా హోం ఐసోలేషన్ కిట్లను పంపిణీ చేస్తున్నారు. ఈ కిట్ల పంపిణీ కార్యక్రమాన్ని జోనల్ కమిషనర్లు పర్యవేక్షిస్తున్నారు. ఈ క్రమంలో జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో కంట్రోల్ రూం ఏర్పాటు చేశారు. హోం ఐసోలేషన్ కిట్ల కోసం కరోనా పాజిటివ్ బాధితులు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్ 040 ? 2111 1111.

ఛార్జ్ వేవ్ కి ఆక్సిజన్‌తో సిద్ధం కండి: కేంద్రానికి సుప్రీం సలహా

హైదరాబాద్ , మే 6: కోవిడ్-19 మహమ్మారి మూడో ప్రభంజనం మరింత వికృతంగా ఉండబోతోందని హెచ్చరికలు వస్తుండటంతో కేంద్ర ప్రభుత్వాన్ని సుప్రీంకోర్టు అప్రమత్తం చేసింది. ఇప్పుడు సిద్ధమైతే రాబోయే ప్రభంజనాన్ని దీటుగా ఎదుర్కొనగలుగుతామని తెలిపింది. ఆక్సిజన్ నిల్వలను సిద్ధంగా ఉంచుకోవాలని తెలిపింది. దేశవ్యాప్తంగా ఆక్సిజన్ పంపిణీ విధానాన్ని సమీక్షించుకోవాలని పేర్కొంది. ఢిల్లీ నగరానికి ఆక్సిజన్ సరఫరాకు సంబంధించిన పిటిషన్‌పై విచారణ సందర్భంగా జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం గురువారం ఈ సలహా ఇచ్చింది. ఢిల్లీలోని కోవిడ్ రోగులకు రోజుకు 700 మెట్రిక్ టన్నుల ఆక్సిజన్ సరఫరాకు కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన ప్రణాళికను సుప్రీంకోర్టు పరిశీలించింది. ఇప్పుడు మనం చేయవలసినది యావత్తు భారత దేశం అవసరాలకు తగిన ప్రణాళికను రూపొందించడమని చెప్పారు జస్టిస్ డీవై చంద్రచూడ్. ఆక్సిజన్ ఆడిట్ జరగాలని, ఆక్సిజన్ కేటాయింపుల కోసం ప్రాతిపదికను మరోసారి మదింపు చేయవలసిన అవసరం ఉందని స్పష్టమవుతోందన్నారు. ఇప్పుడు మనం కోవిడ్-19 మహమ్మారి రెండో దశలో ఉన్నామని, రాబోయే మూడో దశ మరింత విభిన్నంగా ఉండవచ్చునని అన్నారు.

ఛత్తీస్‌గఢ్‌లో విషాదం.. వైద్యం వికటించి

ఒకే కుటుంబంలో 8 మంది మృతి

రాయ్‌పూర్, మే 6: : ఛత్తీస్‌గఢ్‌లోని బిలాస్‌పూర్‌లో విషాదం నెలకొంది. వైద్యం వికటించి ఒకే కుటుంబానికి చెందిన 8 మంది ప్రాణాలు కోల్పోయారు.

మరో ఐదుగురి పరిస్థితి విషమంగా ఉండటంతో చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అనారోగ్యం కారణంగా ఒకే కుటుంబానికి చెందిన 13 మంది స్థానిక డాక్టర్ వద్ద వైద్యం కోసం వెళ్లారు. ఆ డాక్టర్ హోమియోపతి మెడిసిన్ డ్రోసెరా 30లో నాటుసారా కలిపి ఆ కుటుంబ సభ్యులకు ఇంజెక్షన్ రూపంలో ఇచ్చాడు. దీంతో 8 మంది ఒకేసారి చనిపోగా, మిగతా ఐదుగురి పరిస్థితి విషమంగా ఉంది. వైద్యం చేసిన డాక్టర్ పరారీలో ఉన్నాడు. అతని కోసం పోలీసులు గాలిస్తున్నారు.

ముత్తూట్ ఫైనాన్స్‌లో చోరీకి యత్నం

హైదరాబాద్ , మే 6: నగర శివార్లలోని దుండిగల్‌లో ఉన్న ముత్తూట్ ఫైనాన్స్‌లో దుండగులు చోరీకి విఫలయత్నం చేశారు. బుధవారం అర్ధరాత్రి దాటిన తర్వాత దుండిగల్ పరిధి గండిమైసమ్మలో ఉన్న ముత్తూట్ ఫైనాన్స్ గోడకు కన్నం వేసిన గుర్తుతెలియని వ్యక్తులు.. అందులోకి ప్రవేశించారు. దొంగతనం చేయడానికి ప్రయత్నిస్తుండగా అలారం మోగడంతో దొంగల ముఠా అక్కడి నుంచి పరారయ్యింది.

గురువారం విధులకు వచ్చిన సిబ్బంది విషయాన్ని గ్రహించి.. పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలాన్ని క్షుణ్ణంగా పరిశీలించి ఆధారాలు సేకరించారు. చోరీ యత్నం జరిగిన ప్రాంతాన్ని ఏసీపీ రామలింగరాజు పరిశీలించారు. ఈ ఘటనపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

మళ్లీ పెరిగిన బంగారం, వెండి ధర

న్యూఢిలీ, మే 6:_: బంగారం, వెండి ధరలు మళ్లీ పెరిగాయి. దేశ రాజధాని ఢిల్లీలో 10 గ్రాముల స్వచ్ఛమైన బంగారం ధర రూ.439 పెరిగి రూ.46,680కి చేరింది. క్రితం ట్రేడ్‌లో తులం స్వచ్ఛమైన బంగారం ధర రూ.46,241 వద్ద ముగిసింది. అంతర్జాతీయ మార్కెట్‌లలో విలువైన లోహాల ధర పెరుగడమే దేశీయ మార్కెట్లలో బంగారం, వెండి ధర స్వల్పంగా పెరుగడానికి కారణమని హెచ్‌డీఎఫ్‌సీ సెక్యూరిటీస్ నిపుణులు తెలిపారు.

అదేవిధంగా వెండి ధర కూడా పెరిగింది. ఢిల్లీలో కిలో వెండి ధర రూ.1,302 పెరిగి రూ.69,511కి చేరింది. క్రితం ట్రేడ్‌లో కిలో వెండి ధర రూ.68,209 వద్ద ముగిసింది. ఇక ఇంటర్నేషనల్ మార్కెట్‌లలో ఔన్స్ బంగారం ధర 1,792 అమెరికన్ డాలర్‌లు, ఔన్స్ వెండి ధర 26.72 అమెరికన్ డాలర్‌లు పలికింది

ఈటల భూకబ్జాలపై మోత్కుపల్లి సంచలన వ్యాఖ్యలు

హైదరాబాద్ , మే 6: మాజీ మంత్రి ఈటల రాజేందర్ భూకబాలపై బీజేపీ నాయకుడు మోత్కుపల్లి నర్సింహులు సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈటలది ఆత్మగౌరవం కాదు.. ఆత్మద్రోహం అని మోత్కుపల్లి మండిపడ్డారు. దళితుల భూములు కబ్జా చేసిన ఈటల ఆత్మగౌరవం కోసం తన పోరాటం అని వ్యాఖ్యానించడం సిగ్గుపడాల్సిన విషయమని మోత్కుపల్లి ధ్వజమెత్తారు. వందల ఎకరాలు కబ్జా చేసి, వేల కోట్ల రూపాయాలు సంపాదించుకునేందుకు ఈటల రాజేందర్‌కు అవకాశమిచ్చినందుకు.. సీఎం కేసీఆర్ బొమ్మకు జీవితకాలం మొక్కిన తప్పు లేదన్నారు మోత్కుపల్లి.

ఈటల వెనుకాల ఇంత బాగోతం ఉందని ఎవరికీ తెలియదు అన్నారు. పేదోడిని, బీసీని అని చెప్పుకునే ఈటల రాజేందర్ దళితుల భూములను కబ్జా పెట్టడం దారుణం. దేవాలయ భూములు కబ్జా చేయడం సరికాదు. అసైన్డ్ భూములనే కబ్జా చేయాలన్న ఆలోచన ఈటలకు ఎందుకు వచ్చింది అని ప్రశ్నించారు. రాజకీయాల్లోకి వచ్చింది ఆస్తులు సంపాదిం చుకోవడనికా? ప్రజల కోసమా? అని ప్రశ్నించారు.

దళితుల భూములను గుంజుకోవడం ఎంత వరకు సమంజసం అని అన్నారు. నోరు తెరిస్తే ఈటల ఆత్మగౌరవం అంటున్నారు. ఇవాళ దళితుల కోసం పోరాడినప్పుడు కేసీఆర్ ఈటలపై చర్యలు తీసుకుని ఉంటే ఆయన పక్షాన ప్రజలు నిలబడేవారు. నీ విధానం ఆత్మద్రోహం అయినప్పుడు ప్రజలు నీ పక్షాన ఎలా నిలుస్తారని మోత్కుపల్లి ప్రశ్నించారు. కబ్జా చేసిన భూములను దళితులకు తిరిగి ఇవ్వాలని డిమాండ్ చేశారు.

ఇన్ని ఆస్తులు సంపాదించిన బీసీ నాయకుడు రాష్ట్రంలో ఎవరూ లేరని మోత్కుపల్లి స్పష్టం చేశారు. నాయకుడు అనే వాడు ప్రజల కోసం బతకాలి..

శిశు విహార్‌లో పిల్లలకు ప్రత్యేక ఐసోలేషన్ కేంద్రం ప్రారంభం

హైదరాబాద్ , మే 6: కొవిడ్ కేసులు రోజురోజుకు పెరుగుతూ.. అనేకమంది తల్లిదండ్రులు దాని కోరల్లో చిక్కుకుంటున్నారు. ఈ నేపథ్యంలో వారి పిల్లలను సంరక్షించేందుకు, కోవిడ్ కోసం ప్రత్యేకమైన చికిత్స అందించేందుకు మహిళా, శిశు సంక్షేమ శాఖ డైరెక్టరేట్ లోని శిశు విహార్లో స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ ప్రత్యేక ఐసోలేషన్ కేంద్రాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..ఇక్కడ పిల్లల చికిత్సకు ఎలాంటి లోటు లేకుండా ఏర్పాట్లు చేశామని చెప్పారు. కొవిడ్ మహమ్మారి ఉధృతంగా ఉన్న నేపథ్యంలో మహిళా- శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న శిశు విహార్ లో పిల్లల ఆరోగ్య పరిస్థితులను, కొవిడ్ నివారణ, చికిత్స కోసం కల్పిస్తున్న సౌకర్యాలను మంత్రి పర్యవేక్షించారు.

శిశు విహార్ లోని వార్డులను ఒక్కొక్కటిగా తిరుగుతూ? అక్కడ ఉన్న పరిస్థితులను సమీక్షించారు. పిల్లలకు కొవిడ్ సందర్భంగా ఇస్తున్న ఆహారాన్ని, స్టాక్ రూమ్ ను కిచెన్ లోకి మంత్రి స్వయంగా వెళ్లి అక్కడి వంటకాలను పరిశీలించారు.

శిశు విహార్‌లో పిల్లలకు ప్రత్యేక ఐసోలేషన్ కేంద్రం ప్రారంభం

కొవిడ్ బారిన పడ్డ పిల్లలను వెంటనే చేరుకొని వారికి సకాలంలో మెరుగైన చికిత్స అందించేందుకు వాటిని దగ్గర్లోని హాస్పిటల్స్, శిశు కేంద్రాలకు తరలించేందుకు వీలుగా అన్ని జిల్లాలలో ప్రత్యేక వాహనాలను ఏర్పాటు చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు.

కొవిడ్ బారినపడి ఒంటరి అవుతున్న చిన్నపిల్లలను పరిరక్షించేందుకు ఇటీవల ఏర్పాటు చేసిన చైల్డ్ హెల్ప్ లైన్ డెస్క్ కు వెళ్లి అక్కడికి వస్తున్న కేసులను పరిశీలించారు. కార్యక్రమంలో ఆ శాఖ కమిషనర్, ప్రత్యేక కార్యదర్శి దివ్య, అధికారులు తదితరులు ఉన్నారు.

గజరాజు బీభత్సం.. మహిళ మృతి

విజయనగరంమే 6: జిల్లాలో ఏనుగుల బీభత్సం సృష్టించాయి. కొమరాడ మండలం పాతకల్లికోట గ్రామం సమీపాన పొలంలోని ఏనుగుల దాడిలో అల్లాడ అప్పమ్మ అనే మహిళ మృతి చెందింది. పొలానికి వెళ్లిన మహిళను ఏనుగులు తొక్కి చంపాయి.

అప్పమ్మ మృతితో గ్రామంలో తీవ్ర విషాదం చోటు చేసుకుంది. ఏనుగుల దాడిలో చాలా మంది చనిపోతున్నారని అధికారులు పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆవేదన చెందుతున్నారు.

చరిత్రలో నేటినిజం

నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం

కం॥ అంచితమగు "పుట్టపాక"కు
సంచిత విఖ్యాతి నిడిన సద్గుణమతియౌ
తెంచప్ప వరదరాజు"ను
చంచలయగు కీర్తికొంత చక్కగ వలచెన్!!

-రాధశ్రీ

(మే 7 పుట్టపాకు దగ్గరు తెంచప్ప వరదరాజు పుట్టినరోజు...) సెల్: 9494481210

నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం

మీడియాపై ఆంక్షలు ఉండకూడదన్న అంశంపై ఎన్నికల సంఘం ఏకాభిప్రాయం

హైదరాబాద్ , మే 6: మీడియాతో సంబంధానికి సంబంధించి తమ స్థానంపై, మీడియాలో ఇటీవల వచ్చిన కథనాలను భారతదేశ ఎన్నికల సంఘం గమనించింది. ఈ అంశంపై కొన్ని మీడియాల్లో వచ్చిన వార్తలను కూడా చూసింది. దీనిపై ఏదైనా నిర్ణయం తీసుకునే ముందు ఎన్నికల సంఘంలో తగిన చర్చలు ఉంటాయి.

మీడియా కథనాలకు సంబంధించి, మీడియాకు స్వేచ్ఛ ఉండాలన్న తమ విశ్వాసానికి మనస్ఫూర్తిగా కట్టుబడి ఉన్నట్లు ఎన్నికల సంఘం స్పష్టం చేస్తోంది. గత, ప్రస్తుత ఎన్నికలను నిర్వహించడంలో, దేశంలో ఎన్నికల ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడంలో మీడియా సానుకూల పాత్రను మొత్తం ఎన్నికల సంఘం, ప్రతి సభ్యుడు గుర్తిస్తారు. మీడియా కథనాలపై ఆంక్షలు ఉండాలన్న అంశంపై సర్వోన్నత న్యాయస్థానానికి విజ్ఞప్తి చేయకూడదని ఎన్నికల సంఘం ఏకగ్రీవంగా నిర్ణయించింది.

ఎన్నికల ప్రక్రియలు, ప్రచారాలు, పోలింగ్ కేంద్రం నుంచి ఓట్ల లెక్కింపు వరకు ఎన్నికల నిర్వహణను సమర్థవంతంగా మార్చడంలో, ఎన్నికల ప్రక్రియ ప్రారంభం నుంచి చివరి వరకు పారదర్శకతను పెంచడంలో మీడియా పాత్రను ఎన్నికల సంఘం ప్రత్యేకంగా గుర్తిస్తుంది. భారత ఎన్నికల సంఘానికి మీడియా సహజ మిత్రుడు. ఈ విషయంలో ఈసీఈ విధానం మారదు.

టీకా మందు వృథా కావడాన్ని తగ్గించినందుకు ఆరోగ్య సంరక్షణ శ్రామికులను, నర్సులను ప్రశంసించిన ప్రధాన మంత్రి

హైదరాబాద్ , మే 6: టీకా మందు వృథా కావడాన్ని నివారించడం లో ఒక ఉదాహరణ ను నెలకొల్పినందుకు నర్సుల ను, ఆరోగ్య సంరక్షణ శ్రామికుల ను ప్రధాన మంత్రి శ్రీ నరేంద్రమోదీ ప్రశంసించారు.

కరళ ముఖ్యమంత్రి శ్రీ పినారాయి విజయన్ పొందుపరచిన ట్వీట్ ను ప్రధాన మంత్రి ఉదాహరిస్తూ :

"టీకా మందు వృథా ను తగ్గించడం లో మన ఆరోగ్య సంరక్షణ శ్రామికులు, నర్సు లు ఒక ఉదాహరణ ను ఏర్పరచడం బాగుంది. కోవిడ్-19 కి వ్యతిరేకం గా జరుగుతున్న యుద్ధాన్ని బలపరచాలి అంటే అందుకు వ్యాక్సిన్ వృథా ను తగ్గించడం ముఖ్యం." అని ఒక ట్వీట్ లో పేర్కొన్నారు.

డాక్టర్ఫిలిపోజ్ మార్ క్రైసాస్ టమ్ మార్ థోమా వలియా మెట్రోపాలిటన్ కన్నుమూత పట్లసంతాపాన్ని వ్యక్తం చేసిన ప్రధాన మంత్రి

హైదరాబాద్ , మే 6: దయాళువు, పరమ పూజనీయులు డాక్టర్ ఫిలిపోజ్ మార్ క్రైసాస్ టమ్ మార్ థోమా వలియా మెట్రోపాలిటన్ కన్నుమూత పట్ల ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ సంతాపాన్ని వ్యక్తం చేశారు.

"దయాళువు, పరమ పూజనీయులు డాక్టర్ ఫిలిపోజ్ మార్ క్రైసాస్ టమ్ మార్ థోమా వలియా మెట్రోపాలిటన్ కన్నుమూశారని తెలిసి దుఃఖానికి లోనయ్యాను. ఆయన ను ఆయనకు గల సమృద్ధమైన ధార్మిక-ఆధ్యాత్మిక జ్ఞానం, మానవుల ఇక్కట్టుల ను దూరం చేయడానికి పడిన అశేష ప్రయాసల కు గాను సదా స్మరించుకోవడం జరుగుతుంది. మాలంకారా మార్ థోమా సిరియన్ చర్చి సభ్యుల కు ఇదే నా సంతాపం" అని ఒక ట్వీట్ లో ప్రధాన మంత్రి పేర్కొన్నారు.

ఆయుష్ 64 పాత్రపై రాష్ట్రీయ ఆయుర్వేద విద్యాపీఠం వెబ్‌నార్ సిరీస్‌ను నిర్వహిస్తోంది

హైదరాబాద్ , మే 6: ఆయుష్ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని స్వయంప్రతిపత్త సంస్థ అయిన రాష్ట్రీయ ఆయుర్వేద విద్యాపీఠ్ (ఆర్ఎవి) "వాస్తవాల అన్వేషణ- కోవిడ్ 19పై ఆయుష్ 64 పోరాటం"పై సిరీస్ ప్రారంభిస్తోంది. ఈ సిరీస్ మొదటి వెబ్‌నార్ ఈ రోజు మధ్యాహ్నం 2 గంటలకు ఆయుష్ మంత్రిత్వ శాఖకు చెందిన ఫేస్‌బుక్ పేజ్ మరియు యూట్యూబ్ ఛానెల్లో ప్రత్యక్ష ప్రసారం చేయబడుతుంది.

లక్షణం లేని, తేలికపాటి మరియు మితమైన కొవిడ్-19 వైరస్ చికిత్సలో ఆయుష్ 64 ఉపయోగకరంగా ఉందని ఆయుష్ మంత్రిత్వ శాఖ ఇటీవల ప్రకటించడం గమనించదగినది. గృహ ఆధారిత చికిత్స కోసం ఆయుష్ 64 యొక్క సమర్థత దేశంలో ప్రబలంగా ఉన్న కొవిడ్ పరిస్థితిలో అన్నింటికన్నా ముఖ్యమైనది.

విస్తృతమైన శాస్త్రీయ అధ్యయనం తరువాత, ఆయుష్ 64 పాలీ హెర్బల్ ప్రామాణిక సంరక్షణకు అనుబంధంగా లక్షణరహిత, తేలికపాటి మరియు మితమైన కొవిడ్-19 వైరస్ చికిత్సలో ఉపయోగపడుతుందని మరియు ఎస్ఎవోసీతో పోలిస్తే ఆస్పత్రిలో ఉండాల్సిన అవసరాన్ని గణనీయంగా తగ్గిస్తుందని వెల్లడయింది.

ఈ నేపథ్యంలోనే రాష్ట్రీయ ఆయుర్వేద విద్యాపీఠం (ఆర్ఎ) ఈ వెబ్‌నార్ సిరీస్‌ను ప్రారంభించింది. కోవిడ్ -19 నిర్వహణలో ఈ ప్రత్యేకమైన సూత్రీకరణ పాత్ర గురించి ప్రజలలో ప్రామాణికమైన సమాచారాన్ని అందించడం ఈ వెబ్‌నార్ యొక్క లక్ష్యం.

ఈ సిరీస్‌లో ఆయుష్ 64 చికిత్సా ప్రయోజనం మరియు ఇతర సంబంధిత అంశాలపై తమ అనుభవాలని నిపుణులు పంచుకుంటారు. నేటి మొదటి నిపుణుల ప్రసంగం న్యూ ఢిల్లీలోని సెంట్రల్ ఆయుర్వేద పరిశోధనా సంస్థ డైరెక్టర్ (ఇన్స్టిట్యూట్) డాక్టర్ భారతి చేత ఇవ్వబడుతుంది.

ఈ వెబ్‌నార్‌ను ఫేస్‌బుక్ పేజీ (ప్ప్బిబిజూబ://లిలిలి.టజీఈవఎనీనీ.ఈనీఎ/ఎనీజీఎబీబప్ప/) మరియు ఆయుష్ మంత్రిత్వ శాఖకు చెందిన యూట్యూబ్‌లో ప్రత్యక్షంగా చూడవచ్చు.

ఈ ఏడాది నుంచి ఏడో తరగతి విద్యార్థులకు సీబీఎస్ఈ సిలబస్

హైదరాబాద్ , మే 6: ఏపీలోని పాఠశాలల్లో విద్యను అభ్యసించే విద్యార్థులకు సీబీఎస్ఈ విద్యాబోధన అమలు చేయాలని ప్రభుత్వం భావిస్తున్న సంగతి తెలిసిందే. ఈ ఏడాది నుంచే తొలి అడుగు వేయాలని సీఎం జగన్ తలపెట్టారు. తొలుత 7వ తరగతిలో సీబీఎస్ఈ విద్యావిధానం అమలు చేయనున్నారు. ఆపై దశల వారీగా సెంట్రల్ సిలబస్ ను మిగతా తరగతులకు కూడా వర్తింపజేయనున్నారు.

ఈ మేరకు సీబీఎస్ఈ బోర్డుతో రాష్ట్ర విద్యాశాఖ ఒప్పందం కుదుర్చుకోనుంది. ఏపీలో విద్యాప్రమాణాలు మెరుగుపర్చడమే లక్ష్యంగా విద్యారంగంలో సంస్కరణలకు రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. కాగా, 2024-25 విద్యాసంవత్సరం నాటికి పదో తరగతి విద్యార్థులకు సీబీఎస్ఈ విద్యాబోధన అమల్లోకి తీసుకురావాలన్నది ఏపీ ప్రభుత్వ ప్రణాళికగా తెలుస్తోంది.

కడగండ్లు మిగిల్చిన వడగళ్ల వాన...

రాజన్న సిరిసిల్ల ,ఖమ్మం, మే 6 (నేటినిజం ప్రతినిధి):: చందుర్తి మండలంలో గురువారం కురిసిన వడగళ్ల వాన రైతులను ఇబ్బందులకు గురి చేసింది, మండలంలోని బండపల్లి, కిష్టంపేట, సనుగుల,రాంరావుపల్లి, జోగాపూర్ తదితర గ్రామాల్లో భారీ వర్షం కురవడంతో రైతులు పండించిన వరి ధాన్యం తడిసి ముద్దయింది, అమ్మకానికి సిద్ధంగా ఉంచిన ధాన్యం భారీ వర్షానికి తడవడంతో రైతులు ఆవేదనకు గురయ్యారు, అరుగాలం కష్టపడి పండించిన దాన్యం తడిసి మూద్దవడం తో రైతులు బోరున విలపించారు, ఆలాగే కోతకొచ్చిన వరి పంట సైతం వర్షానికి నేలకొరిగింది, అకాల వర్షానికి నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు,

భారతదేశానికి, యునైటెడ్ కింగ్‌డమ్‌కు మధ్య ఎమ్ఒయుకు ఎక్స్-పోస్ట్ ఫ్యాక్టో ఆమోదం తెలిపిన మంత్రిమండలి

హైదరాబాద్ , మే 6: గ్లోబల్ ఇనొవేషన్ పార్ట్‌నర్‌శిప్ (జిఐపి) అంశం పై భారత గణతంత్ర ప్రభుత్వ విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ కు, యునైటెడ్ కింగ్ డమ్ కు చెందిన ఫారిన్, కామన్ వెల్త్ ఎండ్ డివెలప్‌మెంట్ ఆఫీస్ (ఎఫ్‌సిడిఒ) కు మధ్య ఒక అవగాహనపూర్వక ఒప్పంద పత్రం (ఎమ్ఒయు) పై సంతకాల ప్రక్రియ కు ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ అధ్యక్షత న సమావేశమైన కేంద్ర మంత్రివర్గం ఎక్స్-పోస్ట్ ఫ్యాక్టో ఆమోదాన్ని తెలిపింది.

ఈ ఎమ్ఒయు ద్వారా భారతదేశం, యునైటెడ్ కింగ్‌డమ్ లు గ్లోబల్ ఇనొవేషన్ పార్ట్‌నర్‌శిప్ ను ప్రారంభించనున్నాయి. భారతదేశాని కి చెందిన నూతన ఆవిష్కర్త లు మూడో పక్షం దేశాల లో వారి నూతన ఆవిష్కరణ లను మరింత గా పెంచుకోవడానికి జిఐపి ఊతాన్ని అందిస్తుంది.

దీని ద్వారా వారు కొత్త బజారు లను వెతకడం లో ఇది సాయపడి, వారు వారి సొంత కాళ్ళ మీద నిలబడడానికి దోహదం చేస్తుంది. ఇది భారతదేశం లో నూతన ఆవిష్కరణల కు సంబంధించిన స్థితిగతుల ను ప్రోత్సహిస్తుంది కూడాను. జిఐపి లో భాగం గా రూపుదిద్దుకొనే నూతన ఆవిష్కరణ లు సుస్థిర అభివృద్ధి లక్ష్యాల (ఎస్‌డిజి) కి సంబంధించిన రంగాల పై శ్రద్ధ వహించడం ద్వారా స్వీకర్త దేశాలు వాటి ఎస్‌డిజి లను సిద్ధింప చేసుకోవడం లో సైతం సాయపడతాయి.

సీడ్ ఫండింగు ను, గ్రాంటుల ను, పెట్టుబడుల ను, సాంకేతికపరమైన సహాయాన్ని అందించడం ద్వారా ఈ భాగస్వామ్యం భారతీయ నవ పారిశ్రామికవేత్త లు మరియు నూతన ఆవిష్కర్త లు వారు అభివృద్ధిపరచే వినూత్న పరిష్కారాల నిగ్గు దేల్చడానికి, వాటి స్థాయి ని పెంచడానికి, వాటి ని ఎంపిక చేసిన కొన్ని అభివృద్ధి చెందుతున్న దేశాల కు తీసుకు పోవడానికి మద్దతు ను కూడా అందిస్తుంది.

జిఐపి లో భాగం గా ఎంపికైన నూతన ఆవిష్కారణ లు స్థిర అభివృద్ధి లక్ష్యాల సాధన ను శీఘ్ర తరం చేయగలుగుతాయి. జనాభా లో అట్టడుగు స్థాయి లో ఉన్నటువంటి వారికి మేలు ను చేస్తాయి. ఈ రకం గా స్వీకర్త దేశాల లో సమానత్వాన్ని, అన్ని వర్గాలను కలుపుకొని వెళ్ళేటటువంటి వైఖరిని ఇవి పెంపొందించగలుగుతాయి.

జిఐపి దేశాల మధ్య నూతన ఆవిష్కరణల బదలాయింపునకు ఒక అరమరికలకు తావు ఉండనటువంటి, అన్ని వర్గాల కు అవకాశాలు లభించేటటువంటి ఎలక్ట్రానిక్ అంగడి (ఇ-ఃంంజింఖీ)ని కూడా అభివృద్ధి పరుస్తుంది. అంతేకాదు, ప్రభావవంతమైన అంచనా పై ఆధారపడే ఫలితాల ను ఆవిష్కరించడం పై ఇది దృష్టి ని కేంద్రీకరిస్తుంది. అందువల్ల పారదర్శకత్వాన్ని, జవాబుదారుతనాన్ని ఇది పెంపొందిస్తుంది.

ఎండ్ నార్థన్ ఐలండ్‌కు మధ్య ఎమ్ఒయుకు ఆమోదం తెలిపిన మంత్రివర్గం

హైదరాబాద్ , మే 6: వలస పోవడం, మొబిలిటి పార్ట్‌నర్‌శిప్ అనే అంశాల పై భారతదేశ గణతంత్ర ప్రభుత్వానికి, యునైటెడ్ కింగ్‌డమ్ ఆఫ్ గ్రేట్ బ్రిటన్ ఎండ్ నార్థన్ ఐలండ్ ప్రభుత్వాని కి మధ్య సంతకాలైన ఒక అవగాహన పూర్వక ఒప్పంద పత్రానికి (ఎమ్ఒయు కు) ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ అధ్యక్షతన సమావేశమైన కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది.

ఉద్దేశ్యాలు: విద్యార్థులు, పరిశోధకులు, నైపుణ్యాన్ని సంపాదించుకొన్న వృత్తి నిపుణుల రాక-పోకల ను ప్రోత్సహించేందుకు గాను వీజా ల జారీ ని సరళతరం చేయడం, నియమ విరుద్ధ ప్రవాసానికి, మానవుల ను చట్ట విరుద్ధం గా తరలించడానికి సంబంధించిన అంశాల లో ఉభయ పక్షాల మధ్య సహకారాన్ని పటిష్ట పరచుకోవడం అనేవి ఈ ఎమ్ఒయు ఉద్దేశ్యాలు గా ఉన్నాయి.

ఈ ఎమ్ఒయు భారతీయ విద్యార్థుల కు, విద్యార్థుల కు, విద్యావేత్తల కు, పరిశోధకుల కు, వృత్తిపరమైనటువంటి, ఆర్థిక పరమైనటువ ంటి కారణాల తో వలస పోయే వారికి మేలు ను చేస్తుంది. దీనితో పాటు రెండు దేశాల లో ఆర్థికాభివృద్ధి ప్రధానమైనటు వంటి వివిధ ప్రాజెక్టుల కు తోడ్పాటు ను అందించాలనుకొనే వారికి కూడా వారి కులం, వర్గం, మతం అనే అంశాలను గాని, లేదా వారు మగ వారా లేక ఆడవారా అనే భేదాన్ని ను పట్టించుకోకుండా ఈ ఎమ్ఒయు ఉపయోగకరం గా ఉంటుంది. ఈ ఎమ్ఒయు ప్రతిభావంతులు స్వతంత్రం గా రాక- పోకల ను జరుపుకొనేందుకు వీలు ను కల్పించడం ద్వారా ఇరు దేశాల లో నూతన ఆవిష్కరణల కు సంబంధించిన స్థితిగతుల ను బలపరుస్తుంది. విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఒక సంయుక్త కార్యాచరణ సమూహ పాలన యంత్రాంగాన్ని ఏర్పాటు చేసి, ఈ ఎమ్ఒయు ప్రభావవంతమైన విధం గా అమలు అయ్యేటట్లు నిశితం గా పర్యవేక్షిస్తుంది.

2021 మే మరియు జూన్, మరో రెండు నెలల కాలానికి లబ్ధిదారులకు అదనపు ఆహార ధాన్యాలను సరఫరా ప్రతిపాదనకు ఆమోదం తెలిపిన కేంద్ర మంత్రివర్గం

హైదరాబాద్ , మే 6: ఎన్ఎఫ్ఎస్ఏ పరిధిలోకి వచ్చే (ఏఏవై ,పిహెచ్చెచ్) 2021 మే, జూన్ నెలల్లో అదనంగా ప్రధాన్ మంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన దశ ఎఎఎ- కింద మనిషికి నెలకి అయిదు కిలోల చొప్పున ఆహారధాన్యాలను సరఫరా చేయడానికి కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. దీనివల్ల 79.88 కోట్ల మంది లబ్ధిదారులకు ప్రయోజనం కలుగుతుంది. డిబిటి పరిధిలో వున్నవారికి కూడా ఈ ప్రయోజనాన్ని వర్తింప చేస్తారు. ప్రస్తుతం ఎన్ఎఫ్ఎస్ఏ కింద జరుగుతున్న కేటాయింపుల నిష్పత్తి ఆధారంగా ఆహార, ప్రజా పంపిణీ శాఖ రాష్ట్రాలు/ కేంద్రపాలిత ప్రాంతాలకు అదనపు కేటాయింపులనునిర్ణయిస్తుంది. వర్షాలు, తుపానులు లాంటి వాతావరణ పరిస్థితులు, వివిధ ప్రాంతాల్లో అమలులో వున్న సంపూర్ణ పాక్షిక లాక్ డౌన్ పరిస్థితులు , కోవిడ్ వల్ల నెలకొన్న పరిస్థితులు, రవాణా లాంటి అంశాలను దృష్టిలో ఉంచుకొని అదనపు కేటాయింపుల (బియ్యం/ గోధుమ) తరలింపు సమయాలను ఆహార మరియు ప్రజా పంపిణీ శాఖ నిర్ణయిస్తుంది. ఈ కార్యక్రమంలో దాదాపు 80 ఎంటి ల ఆహారధాన్యాలు పంపిణీ అవుతాయి.

టిపిడిఎస్ కింద సుమారు 79.88 కోట్ల మంది వ్యక్తులకు నెలకు 5 కిలోల చొప్పున రెండు నెలల పాటు అదనపు ఆహార-ధాన్యాన్ని ఉచితంగా కేటాయించడం వల్ల 25332.92 కోట్ల రూపాయలను ఆహార రాయితీగా చెల్లించవలసి ఉంటుంది. 36789.2 ఎంటీల బియ్యం, 25731.4 ఎంటీల గోధుమలను పంపిణీ చేస్తారు.

కరోనా వైరస్ వల్ల కలిగిన నష్టాలతో ఆర్థిక సమస్యలను ఎదుర్కొంటున్న పేదలకు అదనపు సరఫహారాలు ఉపశమనాన్ని కలిగిస్తాయి. దీనివల్ల పేదలకు ఆహార ధాన్యాల కొరతను ఎదురు కాదు.

తెలంగాణలో జూన్ నుంచి కరోనా కేసులు పెరగవు: ఐఐటీ మోడల్

హైదరాబాద్ , మే 6: తెలంగాణలో కరోనా ఉధృతి కొనసాగుతూనే ఉంది. రోజువారి కేసుల సంఖ్య వేలల్లో ఉంది. అయితే, జూన్ నుంచి తెలంగాణలో కరోనా కేసులు తగ్గుతాయని ఐఐటీ కాన్పూర్ ప్రొఫెసర్ మనీంద్రా అగర్వాల్ అన్నారు. రాష్ట్రంలో కరోనా కేసుల విషయంలో ఐఐటీ కాన్పూర్ ప్రొఫెసర్ మనీంద్రా అగర్వాల్ కంప్యూటేషనల్ మోడల్ గురించి వివరించారు. తెలంగాణలో జూన్ నుంచి కరోనా కేసులు తగ్గుతాయని తెలిపారు. తెలంగాణలో ఊహించిన దాని కంటే కొంచెం అటు ఇటుగా ఫలితాలు రానున్నాయని చెప్పారు. ఈ మోడల్ ప్రకారం.. మే 20 నుంచి తెలంగాణలో కేసుల లోడ్ అనేది తగ్గుతూ వస్తుందని, కేసులు తగ్గి జూన్ 21 నాటికి ఒకేలా మెయింటైన్ అవుతాయన్నారు. జూన్ 21 నుంచి కరోనా కేసులు పెరగవని కాకపోతే రాష్ట్రంలో మే 12నుంచి 20 వరకూ దారుణంగా కేసులు పెరిగే అవకాశాలు ఉన్నట్లు వెల్లడించారు.

మరోవైపు తెలంగాణ వ్యాప్తంగా అనేక జిల్లాల్లో పాజిటివ్ కేసులు నమోదైన విషయం తెలిసిందే. అయితే వైద్యారోగ్య శాఖ ఇచ్చిన లెక్కల ప్రకారం.. కొవిడ్ కేసులు ములుగు జిల్లాలోనే తక్కువగా ఉన్నాయి. ములుగు మినహాయించి ఇతర 17జిల్లాల్లో వారానికి 100 కంటే తక్కువ కేసులే నమోదయ్యాయి. నారాయణ్ పేట్, మెదక్, నిర్మల్, జనగాం, జయశంకర్ భూపాలపల్లి, కుమరం భీం ఆసిఫాబాద్, జోగులాంబ గద్వాల్ లలో నమోదవుతున్న కేసులు చూస్తుంటే రాష్ట్రంలో కొద్ది చోట్ల మాత్రమే కేసుల నమోదు ఎక్కువగా ఉందని తెలుస్తోంది.

పుంగనూరులో బస్ డిపోను ప్రారంభించిన జగన్

అమలాపురం, మే 6: చిత్తూరు జిల్లా పుంగనూరులో బస్ డిపో, వైయస్ఆర్ జిల్లా కడపలో డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి ఏరియా ఆస్పత్రి ప్రారంభించడం సంతోషంగా ఉందని ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. ఆర్టీసీ కూడా మానవత్వంతో ముందుకొచ్చి ఆస్పత్రిని ఏర్పాటు చేయడం మంచిపరిణామం అన్నారు.

కడపలో ఏరియా ఆస్పత్రిని, పుంగనూరులో ఆర్టీసీ బస్ డిపోను జగన్ తాడేపల్లి క్యాంప్ ఆఫీస్ నుంచి వర్చువల్‌గా ప్రారంభించారు. రూ.7.5 కోట్లతో పుంగనూరు ఆర్టీసీ డిపో, రూ.5.8 కోట్లతో కడపలో ఏరియా ఆస్పత్రిని నిర్మించారు. ఈ సందర్భంగా కడప బస్టాండ్‌కు డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి బస్‌స్టేషన్‌గా నామకరణం చేశారు. అనంతరం జగన్ మాట్లాడుతూ.. 'పాదయాత్రలో పుంగనూరుకు వచ్చినప్పుడు ఆ ప్రాంత ప్రజలకు ఇచ్చిన హామీని నెరవేరుస్తూ డిపోను ప్రారంభించడం దేవుడు నాకిచ్చిన అదృష్టంగా భావిస్తున్నాను. మంచి జరగాలని మనసారా కోరుకుంటూ ఈ రెండు కార్యక్రమాలకు శ్రీకారం చుడుతున్నాం' అన్నారు.

బెంగాల్‌లో కేంద్రమంత్రి మురళీధరన్‌పై దాడి

పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెల్లడైనప్పటి నుంచి రాష్ట్రంలో ఏదో ఒక ప్రాంతంలో హింసాత్మక ఘటనలు జరుగుతూనే ఉన్నాయి. తాజాగా బెంగాల్ లో కేంద్రమంత్రి మురళీధరన్ కారుపై దాడి జరిగింది. కొందరు వ్యక్తులు కర్రలు, రాళ్లతో మంత్రి ప్రయాణిస్తున్న వాహనంపై దాడి చేశారు. పశ్చిమ మిడ్నాపూర్ లోని పంచక్కుడిలో ఈ ఘటన జరిగింది. ఈ సందర్భంగా అక్కడ ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ దాడిలో కేంద్రమంత్రి మురళీధరన్ కారు అద్దాలు ధ్వంసం అయ్యాయి. ఈ దాడిలో తన వ్యక్తిగత సిబ్బందికి గాయాలు అయ్యాయని మురళీధరన్ తెలిపారు. తృణమూల్ కాంగ్రెస్ కార్యకర్తలే తనపై దాడికి పాల్పడ్డారని ఆయన ఆరోపించారు. తన వాహనంపై దాడికి సంబంధించిన వీడియోను ఆయన ట్విట్టర్ లో పోస్ట్ చేశారు.

డ్రోన్లను ప్రయోగాత్మకంగా బియాండ్ విజువల్ లైన్ ఆఫ్ సైట్ (ఐఒబీఎల్) ఎగురవేసేందుకు నిర్వహించడానికి మినహాయింపు

హైదరాబాద్ , మే 6: మానవరహిత విమాన వ్యవస్థ (అన్‌మాన్డ్ ఎయిర్‌క్రాఫ్ట్ సిస్టం - యుఎఎస్) నిబంధనలు,2021 కింద 20 సంస్థలకు డ్రోన్లను ప్రయోగాత్మకంగా దృశ్యమానానికి ఆవల (బియాండ్ విజువల్ లైన్ ఆఫ్ సైట్ -బివిఎల్ఒఎస్) ఎగురవేసేందుకు పౌర విమానయాన శాఖ షరతులతో కూడిన మినహాయింపును ఇచ్చింది. దృశ్యమానానికి ఆవల డ్రోన్ల కార్యకలాపాలకు సంబంధించిన తదుపరి యువిఎ నిబంధనల అనుబంధ చట్రాన్ని అభివృద్ధి చేయడంలో ఈ ప్రాథమిక అనుమతులు తోడ్పడనున్నాయి.

భవిష్యత్తులో డ్రోన్ల ద్వారా సరఫరాలు, డ్రోన్లను ఉపయోగించి ఇతర ప్రధాన అనువర్తనాలకు చట్రాన్ని రూపొందించడంలో బివిఎల్ఒఎస్ ప్రయోగాలు సాయపడతాయి.

దృశ్యమానానికి ఆవల డ్రోన్లను ప్రయోగాత్మకంగా చేపట్టేందుకు ఆసక్తి వ్యక్తీకరణను (ఇఒఐ - ఎక్స్‌ప్రెషన్ ఆఫ్ ఇంటరెస్ట్) ఆహ్వానించేందుకు బివిఎల్ఒఎస్ ప్రయోగాత్మక అంచనా, పర్యవేక్షణ కమిటీ (బివిఎల్ఒఎస్ ఎక్స్‌పెరిమెంట్ అసెస్‌మెంట్ అండ్ మానిటరింగ్ కమిటీ -బిఇఎఎం)ను కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. పైన పేర్కొన్న యోచనపై డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డిజిసిఎ) ఆసక్తి వ్యక్తీకరణ నోటీసును (27046/70/2019 -ఎఇడి-డిజిసిఎ- తేదీ 13 మే,2019) జారీ చేసింది. ప్రయోగాత్మకంగా డ్రోన్లను ప్రయోగించేందుకు తమకు అందిన 34 ఇఒఐలను బిఇఎఎం కమిటీ అంచనా వేసి, మొత్తం 20 కన్సోర్షియా (ఎంపిక చేసిన కన్సోర్షియా)ను ఎంపిక చేసింది.

ఈ మినహాయింపులు బిఇఎఎం కమిటీ జారీ చేసిన నిబంధనలు/ మినహాయింపులు (లేదా భవిష్యత్తులో జారీ చేయనున్నవి) ఇఒఐ నోటీసులో పేర్కొన్న ఉత్తరువులకు పూర్తిగా కట్టుబడి ఉండాలి. ఈ షరతులతో కూడిన మినహాయింపులు ఒక ఏడాది పాటు చెల్లుబాటులో ఉంటాయి లేదా తదుపరి ఉత్తర్వులు జారీ అయ్యేవరకు, ఏది ముందు అయితే అందుకు అనుగుణంగా ఉనికిలో ఉంటాయి.

ప్రయోగాత్మక బివిఒఎల్ఎస్ డ్రోన్ కార్యకలాపాలకు ఎంపిక చేసిన కన్సోర్షియా జాబితా

1. ఎయిరోస్పేస్ ఇండస్ట్రీ డెవలప్‌మెంట్ అసోసియేషన్ ఆఫ్ తమిళనాడు (ఎఐడిఎటి)
2. ఎఎన్ఆర్ఎ కన్సోర్షియం ఎ
3. ఎఎన్ఆర్ఎ కన్సోర్షియం బి
4. ఆస్టీరియా ఎయిరోస్పేస్ ప్రైవేట్ లిమిటెడ్
5. ఆటోమైక్రో యుఎఎస్ ఎయిరోటెక్ ప్రైవేట్ లిమిటెడ్
6. సెంటిలియన్ నెట్‌వర్క్స్ ప్రైవేట్ లిమిటెడ్
7. క్లియర్ స్కై ఫ్లైట్ కన్సోర్షియం
8. దక్ష అన్‌మాన్డ్ సిస్టమ్స్ ప్రైవేట్ లిమిటెడ్
9. డన్జో ఎయిర్ కన్సోర్షియం
10. మారుత్ డ్రోన్‌టెక్ ప్రైవేట్ లిమిటెడ్
11. సాగర్ డిఫెన్స్ ఇంజినీరింగ్ ప్రైవేట్ లిమిటెడ్
12. సౌబికా కన్సోర్షియం
13. స్కైలార్క్ డ్రోన్స్ ఉ స్విగ్గి
14. షాప్ ఎక్స్ ఆమ్నీ ప్రెజెంట్ కన్సోర్షియం
15. స్పైస్‌జెట్ లిమిటెడ్
16. టెర్రాడ్రోన్ కన్సోర్షియం బి
17. ది కన్సోర్షియం
18. థ్రాటల్ ఎయిరోస్పేస్ సిస్టంస్ ప్రైవేట్ లిమిటెడ్
19. వాల్యూథాట్ ఐటి సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్
20. వర్జీనియా టెక్ ఇండియా

పిఎం కేర్స్ నిధులతో ఢిల్లీ ఎయిమ్స్, ఆర్ ఎం ఎల్ ఆస్పత్రులలో రెండు భారీ ఆక్సిజెన్ ప్లాంట్ల నిర్మాణం

హైదరాబాద్ , మే 6: పిఎం కేర్స్ నిధులతో ఢిల్లీ ఎయిమ్స్, ఆర్ ఎం ఎల్ ఆస్పత్రులలో చేపట్టిన రెండు భారీ ఆక్సిజెన్ ప్లాంట్ల నిర్మాణం కేవలంవారం రోజుల్లోనే పూర్తి కావటం ఒక చెప్పుకోదగిన పరిణామం. యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి వాయుమార్గం ద్వారాకోయంబత్తూరు నుంచి తరలించి నిన్ననే ఢిల్లీలో నెలకొల్పారు. ఈ రెండు ప్లాంట్లలోనూ ఈ సాయంత్రం నుంచే ఆక్సిజెన్ఉత్పత్తి జరుగుతుంది.

దేశవ్యాప్తంగా కోవిడ్ కేసులు పెద్ద ఎత్తున పెరుగుతూ ఉండటంతో దేశవ్యాప్తంగా 500 ఆక్సిజెన్ తయారీ యూనిట్లనిర్మాణం కేసం పిఎం కేర్స్ నుంచి నిధుల కేటాయింపు జరిగింది. వీటి నిర్మాణం మూడు నెలలలోపు పూర్తవుతుంది. ఇందులో ఐదు భారీ ప్లాంట్లను ఎయిమ్స్ ట్రామా సెంటర్ లోను, రామ్ మనోహర్ లోహియా ఆస్పత్రి (ఆర్ ఎం ఎల్),సఫ్దర్ జంగ్ ఆస్పత్రిలోను, లేడీ హార్డింజ్ మెడికల్ కాలేజ్, ఝజ్జర్ ఎయిమ్స్ (హర్యానా) లోను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు.

ఈ ఏడాది నుంచి ఏడో తరగతి విద్యార్థులకు సీబీఎస్ఈ సిలబస్

అమలాపురం, మే 6: ఏపీలోని పాఠశాలల్లో విద్యను అభ్యసించే విద్యార్థులకు సీబీఎస్ఈ విద్యాబోధన అమలు చేయాలని ప్రభుత్వం భావిస్తున్న సంగతి తెలిసిందే. ఈ ఏడాది నుంచే తొలి అడుగు వేయాలని సీఎం జగన్ తలపెట్టారు. తొలుత 7వ తరగతిలో సీబీఎస్ఈ విద్యావిధానం అమలు చేయనున్నారు. ఆపై దశల వారీగా సెంట్రల్ సిలబస్ ను మిగతా తరగతులకు కూడా వర్తింపజేయనున్నారు.

ఈ మేరకు సీబీఎస్ఈ బోర్డుతో రాష్ట్ర విద్యాశాఖ ఒప్పందం కుదుర్చుకోనుంది. ఏపీలో విద్యాప్రమాణాలు మెరుగుపర్చడమే లక్ష్యంగా విద్యారంగంలో సంస్కరణలకు రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. కాగా, 2024-25 విద్యాసంవత్సరం నాటికి పదో తరగతి విద్యార్థులకు సీబీఎస్ఈ విద్యాబోధన అమల్లోకి తీసుకురావాలన్నది ఏపీ ప్రభుత్వ ప్రణాళికగా తెలుస్తోంది.

ఏపీలో కరోనా నియంత్రణ చర్యలపై హైకోర్టు అసంతృప్తి..

అమలాపురం, మే 6: ఏపీలో కరోనా నియంత్రణ కోసం రాష్ట్ర ప్రభుత్వం సరైన చర్యలు తీసుకోవట్లేదని హైకోర్టు అసంతృ

బ్లాక్ మార్కెట్‌లో రెమ్ డిసివిర్ - ముగ్గురు అరెస్ట్?

వరంగల్‌వే 6: కరోనా వ్యాధిగ్రస్తులకు అత్యవసర సమయాల్లో డాక్టర్లు అందించే రెమ్ డెసివర్ ఇంజక్షన్లను ఎం.ఆర్.పి కన్నా అత్యధిక రెట్లతో అమ్ముతూ సొమ్ము చేసుకుంటున్న ముగ్గురు సభ్యుల ముఠాను టాస్క్ ఫోర్స్ మరియు సుబేదారి పోలీసులు సంయుక్తంగా గురువారం అరెస్టు చేసారు. వీరి నుండి 28 రెమ్ డెసివర్ ఇంజక్షన్లు, 20 వేల నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

ఈ అరెస్టు సంబంధించి వరంగల్ పోలీస్ కమిషనర్ డా. తరుణ్ జోషి వివరాలను వెల్లడిస్తూ ప్రస్తుతం కరోనా వ్యాధి తీవ్రత అధికంగా వుండటంతో పాటు, అత్యధిక వ్యాధిగ్రస్తులు వ్యాధి నివారణకు హాస్పటల్ను ఆశ్రయిస్తున్నారు. ఇదే సమయంలో కరోనా వ్యాధి చికిత్సలో భాగంగా వ్యాధిగ్రస్తులకు అత్యవసర సమయంలో అందించే రెమ్ డెసివర్ ఇంజక్షన్ల వినియోగం అధికకావడంతో పాటు ప్రస్తుతం మార్కెట్ అందుబాటులో లేకపోవడంతో ఇదే అదునుగా భావించి స్థానికంగా వుండే హాస్పటల్ వుందే మందులషాపులో పనిచేస్తూ రెమ్ డెసివర్ ఇంజక్షన్లను బ్లాక్ మార్కెట్ ద్వారా అధిక ధరలకు అమ్మి సొమ్ము చేసుకోనేందుకు సిద్ధపడ్డారు. ఇందులో భాగంగా నగరంలోని ఓ ప్రవైయిట్ హాస్పటల్ లో మందుదుకాణాన్ని నిర్వహిస్తున్న ఈ ముఠా సభ్యులు హెటీరో ఫార్మ కంపెనీ నుండి రెమ్ డెసివర్ ఇంజక్షన్లను ఒక్కోటి 2,800/-రూపాయల చోప్పున కోనుగోలు వ్యాధిగ్రస్తులకు 3,490/- అమ్మాల్సి వుంటుంది.

కాని ప్రస్తుతం ఈ రెమ్ డెసివర్ ఇంజక్షన్లు ప్రస్తుతం మార్కెట్లో అందుబాటులో లేకపోవడంతో సంబంధిత హాస్పటల్ ఫార్మసీ యాజమాన్యం మరియు సిబ్బంది కరోనా వ్యాధి గ్రస్తులకు 35వేల రూపాయల నుండి 45వేల రూపాయలకు బ్లాక్ మార్కెట్లో అమ్మి సొమ్ము చేసుకోవడం జరుగుతోంది.

ఈ బ్లాక్ దందాపై సమాచారం అందుకున్న టాస్క్ ఫోర్స్ మరియు సుబేదారి పోలీసులు సంబంధిత హాస్పటల్ మందుల దుకాణంపై దాడులు నిర్వహించి వారి వద్ద నుండి 28 రెమ్ డెసివర్ ఇంజక్షన్లతో పాటు 20వేల నగదు, ముగ్గురు నిందితులను పోలీసులు ఈరోజు మద్యాహ్నం అరెస్టు చేసారు. పోలీసులు అరెస్టు చేసిన వారిలో బాగాజీ మనోహర్, ఫార్మసీ అసిస్టెంట్, మండి బజార్, వరంగల్, .కొలిపాక కుమారస్వామి, ఫార్మసిస్ట్, భీమారం, వరంగల్,.ఐత అశోక్, ఫార్మసీ వర్కర్, కరీమాబాద్, వరంగల్ ఉన్నారు..

ఈ బ్లాక్ ముఠాను అరెస్టు చేయడంలో ప్రతిభ కనబరిచిన సెంట్రల్ జోన్ డి.సి.పి పుష్పా, హన్మకొండ ఎ.సి.పి జితేందర్ రెడ్డి, టాస్క్ ఫోర్స్ ఎ.సి.పి ప్రతాప్ కుమార్, ఇన్ స్పెక్టర్ శ్రీనివాస్ జీ, సుబేదారి ఇన్ స్పెక్టర్ రామవేందర్, సుబేదారి సబ్-ఇన్స్ స్పెక్టర్ సాంబమూర్తి,టాస్క్ ఫోర్స్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ సోమలింగం, కానిస్టేబుల్లు శ్రీకాంత్, శృంస్మహేందర్, మహమ్మద్ ఆలీ, శ్రీనివాస్, రాజేష్, సృజన్, మీర్ మహమ్మద్ ఆలీ, శ్రీనివాస్ రాజు, చిరు మరియు విజయ్ లను వరంగల్ పోలీస్ కమిషనర్ అభినందించారు.

బ్లాక్ మార్కెట్‌లో రెమిడెసివర్ ఇంజక్షన్ల.. ముఠా అరెస్ట్

హైదరాబాద్ , మే 6: రెమిడెసివర్ ఇంజక్షన్లను బ్లాక్ మార్కెట్‌లో అమ్మేస్తున్న ముఠాను వరంగల్ పోలీసులు అరెస్టు చేశారు. కరోనా వ్యాధిగ్రస్తులకు అత్యవసర సమయాల్లో డాక్టర్లు అందించే రెమ్ డెసివర్ ఇంజక్షన్లను ఎంఆర్‌పీ కన్నా అత్యధిక రెట్లతో అమ్ముతూ సొమ్ము చేసుకుంటున్న ముగ్గురు సభ్యుల ముఠాను టాస్క్ ఫోర్స్, సుబేదారి పోలీసులు అరెస్ట్ చేశారు. వీరి నుంచి 28 రెమిడెసివర్ ఇంజక్షన్లు, 20వేల నగదును స్వాధీనం చేసుకున్నారు. మనోహర్, కుమారస్వామి, అశోక్ అదుపులో తీసుకుని విచారిస్తున్నారు.

కరోనా రోగులను ప్రాణాల నుంచి కాపాడేందుకు ఉపయోగిస్తున్న రెమిడిసివిర్ ఇంజెక్షన్ల కొరతగా సృష్టించి బ్లాక్ మార్కెట్ లో విక్రయాలు చేస్తున్నారని వరంగల్ పోలీస్ కమిషనర్ తరుణ్ జోషి తెలిపారు. రెమిడెసివిర్ ఇంజనక్షన్ల కొరత నేపథ్యంలో ఆస్పత్రుల వద్ద ఉండే మందులషాపులో పనిచేస్తూ రెమిడెసివర్ ఇంజక్షన్లను బ్లాక్ మార్కెట్ ద్వారా అధిక ధరలకు ఇంజక్షన్లను అమ్మి సొమ్ము చేసుకుంటున్నారని తెలిపారు. ఓ ప్రైవేట్ హాస్పిటల్ లో మందుదుకాణాన్ని నిర్వహిస్తున్నఈ ముఠా సభ్యులు హెటీరో ఫార్మ కంపెనీ నుండి రెమ్ డెసివర్ ఇంజక్షన్లను ఒక్కోటి రూ. 2,800 చోప్పున కోనుగోలు చేసి వ్యాధిగ్రస్తులకు రూ. 3,490/- అమ్మాల్సి ఉంటుంది. కాని ప్రస్తుతం రెమిడెసివర్ ఇంజక్షన్లను మార్కెట్లో అందుబాటులో లేకపోవడంతో సంబంధిత ఆస్పత్రులు, ఫార్మసీ యాజమాన్యం, కరోనా బాధితులకు రూ. 35 వేల నుండి 45వేల రూపాయలకు బ్లాక్ మార్కెట్లో అమ్మి సొమ్ము చేసుకుంటున్నారని సీపీ తరుణ్ జోషి చెప్పారు.

కరోనా ట్రీట్మెంట్ ఫ్రీ అంటూ డబ్బా కొట్టాడు ఫేక్ సీఎం

అమలాపురం, మే 6: కరోనాను కట్టడి చేయడంలో జగన్ సర్కార్ విఫలమైందంటూ మరోసారి విరుచుకుపడ్డారు టీడీపీ ఎమ్మెల్సీ బుద్ధ వెకంన్న. ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల్లో కరోనాకు ఉచితంగా చికిత్స అంటూ ముఖ్యమంత్రి జగన్ చెప్పిన ఓ వీడియోను ట్విట్టర్ లో పోస్ట్ చేసిన బుద్ధా వెంకన్న.. దీనిపై విమర్శలు గుప్పించారు.

'ఇక్కడ ఏపీ ప్రజలకు అర్థం కాకూడదని, ఇంగ్లిష్ లో ఒక వీడియో చేసి, కరోనా ట్రీట్మెంట్ ఫ్రీ అంటూ డబ్బా కొట్టాడు, ఫేక్ సీఎం. అది పట్టుకుని, పేటీఎం పెద్ద కూలీలు రంగంలోకి దిగి, నేషనల్ వైడ్ డబ్బా కొట్టించారు. ఇవన్నీ తప్పుడు వార్తలు అంటూ అనేక ఫ్యాక్ట్ చెక్ వెబ్ సైట్లు కౌంటర్ ఇచ్చాయి. జగన్ రెడ్డి, నీకు దమ్ము ఉంటే, కరోనా ట్రీట్మెంట్ ఫ్రీ, ఒక్క పైసా అవసరం లేదని, ప్రతి హాస్పిటల్ ముందు, నీ సుందరమైన ముఖంతో, ఒక బ్యానర్ పెట్టించు. ఫేక్ ఫెలోస్ , ఫేక్ పార్టీ అనేది ఇందుకే' ' అని బుద్ధా వెంకన్న విమర్శించారు.

కరోనా కష్టకాలంలో రైతులను ఆదుకుంటున్న ప్రభుత్వం

మహబూబ్‌నగర్, మే 6: : కరోనా కష్టకాలంలో కష్టపడి పంట పండించిన రైతులు ఇబ్బందులు పడకుండా వారి గ్రామాల్లోని ధాన్యం కొనుగోలు చేస్తూ సీఎం కేసీఆర్ అన్నదాతకు అండగా ఉన్నారని జడ్చర్ల ఎమ్మెల్యే డా.సి.లక్ష్మా రెడ్డి అన్నారు.

జడ్చర్ల పట్టణంలోని అగ్రికల్చరల్ మార్కెట్ యార్డ్ (గంజి) లో మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రభుత్వ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయాన మాట్లాడారు. రైతులంతా ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. రైతులను ఇబ్బంది పెట్టకుండా కొనుగోళ్లు వెంటనే పూర్తి అయ్యేలా అధికారులు అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు.

కల్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి రాజు

రాజన్న సిరిసిల్ల ,ఖమ్మం, మే 6 (నేటినిజం ప్రతినిధి):: వేములవాడ పట్టణంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కళ్యాణ లక్ష్మి పథకం లో భాగంగా గురువారం వేములవాడ పట్టణానికి చెందిన 101 మందికి కల్యాణ లక్ష్మి చెక్కులు మంజూరు అయినా, గురువారం 9, 12 వ వార్డులో 10మంది లబ్ధిదారులకు మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవిరాజు చెక్కులను అందజేస్తారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరోనా విపత్కర పరిస్థితుల్లో కూడా ప్రతి ఇంటికి సంక్షేమ పథకం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి గారు ఒక ఇంటి పెద్ద కొడుకుగా భావించి ఇంటి ఆడ బిడ్డ కు కట్నంగా కళ్యాణ లక్ష్మి పథకం ప్రారంభించి లక్ష 116 రూపాయలను అందజేయడం జరుగుతుందని మరి ఈ విధంగా వేములవాడ పట్టణంలో ని 101 లబ్ధిదారులకు కరోనా విపత్కర పరిస్థితుల దృష్ట్యా వారి వారి వార్డులలో స్థానిక కౌన్సిలర్ ద్వారా రెవెన్యూ సిబ్బంది ద్వారా కళ్యాణ లక్ష్మి చెక్కులను అందజేయడం జరుగుతుందని వారు అన్నారు,అదేవిధంగా మన శాసనసభ్యులు కరోనా విపత్కర పరిస్థితుల్లో కూడా ఎప్పటికప్పుడు అధికారులను నాయకులను అప్రమత్తం చేసుకుంటూ ఏ సంక్షేమ పథకం ఆగకుండా ప్రజా శ్రేయస్సు కోసం పని చేయడం జరుగుతుందని తెలియజేశారు. ఈ సందర్భంగా కళ్యాణ లక్ష్మి చెక్కులు పొందిన లబ్ధిదారులు రాష్ట్ర ముఖ్యమంత్రి శాసనసభ్యులు రమేష్ బాబు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ రామతీర్థపు కృష్ణవేణి హరీష్ , రెవెన్యూ సిబ్బంది, లబ్ధిదారులు పాల్గొన్నారు

లక్షణాలుంటే వెంటనే చికిత్స మొదలు పెట్టాల్సిందే...

హైదరాబాద్ , మే 6: సకాలంలో ట్రీట్‌మెంట్ అందితే కరోనా సోకిన వెంటనే నయమవుతుంది. జలుబు, జ్వరం, దగ్గు, ఒళ్లు నొప్పులు, వాంతులు, విరేచనలు ఇలా కరోనా లక్షణాలు కనిపించిన వెంటనే ఏ మాత్రం ఆలస్యం చేయొద్దని రాష్ట్ర ప్రభుత్వం సూచిస్తోంది. వెంటనే ప్రభుత్వ దవాఖానాల్లో అందించే కరోనా కిట్‌తో సొంతంగా వైద్యం ప్రారంభించాలని చెబుతోంది. ప్రస్తుత పరిస్థితులత్లో లక్షణా లు కనిపించిన వెంటనే కరోనా టెస్టుల కోసం జనం పరు గులు పెడుతున్నారు. దీంతో టెస్టు ఫలితాలు వచ్చే సరికి రోజుల సమయం పడుతోంది. ?ఒక వేళ వైరస్ సోకితే అప్ప టికే బాధితుల్లో వైరస్ లోడ్ పెరిగిపోతోంది. ఈ పరిస్థితుల్లో కరోనా లక్షణాలు కనిపించిన వెంటనే దగ్గర్లోని పీహెచ్‌సీ, యూపీహెచ్‌సీకి వెళ్లి ఓపీలోనే కరోనా కిట్ తీసుకుని అందులోని ఔషధాలను వాడాలని సూచిస్తోంది. డాక్సీ సైక్లిన్‌ను ఉదయం రాత్రి 5 రోజులపాటు, పారాసిటమాల్, విటమిన్ సీ, మల్టిట విటమిన్ ట్యాబ్లెట్లను ప్రతీ రోజూ ఉద యం, రాత్రి 10 రోజులపాటు, లెవో సిట్రజిన్, టెస్టులు పెడుతున్నారు. దీంతో టెస్టు ఫలితాలు వచ్చే సరికి రోజుల సమయం పడుతోంది. ?ఒక వేళ వైరస్ సోకితే అప్ప టికే బాధితుల్లో వైరస్ లోడ్ పెరిగిపోతోంది. ఈ పరిస్థితుల్లో కరోనా లక్షణాలు కనిపించిన వెంటనే దగ్గర్లోని పీహెచ్‌సీ, యూపీహెచ్‌సీకి వెళ్లి ఓపీలోనే కరోనా కిట్ తీసుకుని అందులోని ఔషధాలను వాడాలని సూచిస్తోంది. డాక్సీ సైక్లిన్‌ను ఉదయం రాత్రి 5 రోజులపాటు, పారాసిటమాల్, విటమిన్ సీ, మల్టిట విటమిన్ ట్యాబ్లెట్లను ప్రతీ రోజూ ఉద యం, రాత్రి 10 రోజులపాటు, లెవో సిట్రజిన్, టెస్టులు పెడుతున్నారు. దీంతో టెస్టు ర్యాంటడిన్, విటమిన్ డీ ట్యాబ్లెట్లను ప్రతీ రోజూ ఉదయం ఒకటి చొప్పున వేసుకోవాలని సూచిస్తోంది. అప్పటికే జ్వరం, కరోనా లక్షణాలు తగ్గకపోతే మిథైల్ ప్రెడ్నిసోలోన్ అనే మాత్రలను ఉదయం, రాత్రి 5 రోజులపాటు వాడాలని వైద్య, ఆరోగ్య శాఖ సూచిస్తోంది.

ఈ విషయాలను ప్రత్యేకంగా కరపత్రం రూపంలో ముద్రించి మరీ రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేస్తోంది. ఒకవేళ కిట్లు అందుబాటులో లేకపోయిన దగ్గర్లోని మెడికల్ షాపుల్లో కొనుగోలు చేయాలని సూచిస్తోంది.

ఇంటికే హోం ఐసోలేషన్ కిట్..

కరోనా సోకడంతో హోం ఐసోలేషన్‌లో చికిత్స పొందుతున్న బాధితులకు వారి ఇళ్ల వద్దకే కరోనా కిట్‌లను చేర్చాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. కరోనా సెకండ్‌వేవ్ ఉధృతమవుతున్న నేపథ్యంలో ఈ కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర వ్యాప్తంగా పాజిటివ్ కేసుల సంఖ్య పెరుగుతుండడంతో లక్షణాలు లేని వారి ఇంట్లోనే చికిత్స పొందుతున్నారు. హోం ఐసోలేషన్ కిట్‌లో అవిసరమైన ఔషధాలతోపాటు మాస్కులు, శానిటైజర్లను ప్రభుత్వమే ఉచితంగా అందిస్తోంది.

దెబ్బకు కరోనా పరార్..

లక్షణాలు కనిపించిన వెంటనే పారానిటమాల్, మల్టివిటమిన్ ట్యాబ్లెట్లతో చికిత్స ప్రారంభించాలన్న ప్రభుత్వ నిర్ణయం భేష్. ఇలా చేస్తే టెస్టుల కోసం, ఫలితాల కోసం కాలయాపనతో విలువైన సమయం వృథాకాదు. లక్షణాలు ఉన్న వెంటనే చికిత్స ప్రారంభిస్తే కోవిడ్ సోకినా ప్రాథమిక దశలోనే నయమవుతుంది. వైరస్ లోడ్ పెరిగే ఆస్కారం ఉండదు. ఊపిరితిత్తులు ఇన్‌ఫెక్ట్ అయ్యే పరిస్థితులు రావు. తొలి దశలోనే రోగి శరీరంలోనుంచి కరోనా పారిపోవాల్సిందే. తెలంగాణ ప్రభుత్వ వైద్యుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డా. పుట్ల శ్రీనివాస్

లాక్‌డౌన్‌తోనే కోవిడ్ కట్టడి..!

వికారాబాద్ మే 6: : కోవిడ్ వైరస్ వ్యాప్తిని కట్టడి చేయడానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ఏమాత్రం ఫలించడం లేదు. రాత్రి కర్ఫ్యూ విధించినా పెద్దగా కేసుల సంఖ్య తగ్గడం లేదు. రాత్రి కర్ఫ్యూకు తోడు ప్రభుత్వం కొన్ని ఆంక్షలను అమలు చేస్తోంది. అయినా కూడా వైరస్ వ్యాప్తికి అడ్డుకట్ట పడడం లేదు. పక్క రాష్ట్రాలలో ఇలాంటి పరిస్థితిని లాక్‌డౌన్ ద్వారా అధికమించారు. మహారాష్ట్ర.. కర్ణాటక రాష్ట్రాలలో సంపూర్ణ లాక్‌డౌన్‌ను అమలు చేసి కోవిడ్ వైరస్ వ్యాప్తిని కట్టడి చేశారు. ఇక్కడా అలాంటి లాక్‌డౌన్‌ను అమలు చేయాలనే డిమాండ్ వివిధ వర్గాల నుంచి వ్యక్తమవుతోంది. ప్రభుత్వం సైతం లాక్‌డౌన్ వైపు అడుగులు వేస్తున్నట్లు తెలుస్తోంది. ఏక్షణమైనా లాక్‌డౌన్‌పై నిర్ణయం వెలువరించే అవకాశం కనిపిస్తోంది.

జిల్లాలో కోవిడ్ కేసుల సంఖ్య పెరుగుతోంది. ప్రభుత్వం నిర్వహించే పరీక్షలలో ప్రతిరోజు 300 మందికిపైగా వైరస్ కేసులు వెలుగులోకి వస్తున్నాయి. జిల్లాలో కోవిడ్ పాజిటివ్ శాతం అధికంగా ఉన్నట్లు వైద్య వర్గాలు పేర్కొంటున్నాయి. జిల్లా వ్యాప్తంగా 1253 పరీక్షలు నిర్వహించగా 341కి కోవిడ్ పాటిజివ్‌గా వచ్చింది. అంటే పాజిటివ్ శాతం 25 శాతం వరకు ఉంది. అంటే పంద మందికి పరీక్షలు నిర్వహిస్తే వారిలో 25 మందికి పాజిటివ్ వస్తోంది. రాష్ట్రంలో అత్యధిక పాజిటివ్ శాతం ఉన్న జిల్లాలలో వికారాబాద్ మూడో స్థానంలో ఉన్నట్లు సమాచారం. ఈ పరిస్థితిని కట్టడి చేసేందుకు ప్రభుత్వం కొన్ని చర్యలను చేపట్టింది. రాత్రి 9 గంటల నుంచి ఉదయం 5 గంటల వరకు కర్ఫ్యూను అమలు చేస్తున్నారు. ఈ కర్ఫ్యూ ప్రభావం పాజిటివ్ కేసులపై ఏమాత్రం చూపడం లేదు. ఉదయం వేళ యథావిధిగా ప్రజలు ఎలాంటి కోవిడ్ నిబంధనలు పాటించకుండానే మార్కెట్లకు పోటెత్తుతున్నారు. యధేచ్ఛగా ఇతర రాష్ట్రాల నుంచి రాకపోకలు సాగుతున్నాయి. సరిహద్దులలో అంతర్‌రాష్ట్ర రవాణాపై కూడా ఆంక్షలు లేకపోవడం గమనార్హం.

ఈ పరిస్థితిని అధికమించేందుకు లాక్‌డౌన్ విధించాలనే అభిప్రాయం సర్వత్రా వినిపిస్తోంది. కేంద్రం కూడా లాక్‌డౌన్‌పై తాజాగా మార్గదర్శకాలను జారీ చేసింది. లాక్‌డౌన్ విధించే అంశంపై రాష్ట్ర ప్రభుత్వాలు నిర్ణయం తీసుకోవాలని సూచించింది. ఇప్పటికే పలు రాష్ట్రాలు లాక్‌డౌన్‌ను అమలు చేస్తున్నాయి. మహారాష్ట్రలో కేసుల సంఖ్య అధికంగా ఉండడంతో లాక్‌డౌన్‌ను అమలు చేస్తున్నారు. పొరుగున ఉన్న కర్ణాటకలో కూడా రెండు వారాల పాటు లాక్‌డౌన్‌ను విధించారు. ఆంధ్రప్రదేశ్‌లో మధ్యాహ్నం 12 గంటల నుంచి కర్ఫ్యూను అమలు చేయేలాని నిర్ణయించారు. లాక్‌డౌన్‌తో మహారాష్ట్ర..కర్ణాటకలో కేసుల సంఖ్య తగ్గినట్లు..వైరస్ వ్యాప్తిని కట్టడి చేసినట్లు అక్కడి వైద్య అధికారులు ప్రకటించారు. మరోవైపు సుప్రీం కోర్టు..హైకోర్టులు కూడా లాక్‌డౌన్ విధించడంపై నిర్ణయం తెలియజేయాలని కేంద్ర..రాష్ట్ర ప్రభుత్వాలను కోరడం గమనార్హం.

కోవిడ్ వైరస్ వ్యాప్తిని కట్టడి చేయాలంటే రెండు వారాల లాక్‌డౌన్‌ను అమలు చేయాలని వైద్య వర్గాలు పేర్కొంటున్నాయి. సంపూర్ణ లాక్‌డౌన్‌ను విధిస్తే ఎక్కడి వారు అక్కడే ఉండిపోతారని.. దీంతో వైరస్ వ్యాప్తి పూర్తిగా తగ్గిపోతుందని వైద్యులు సూచిస్తున్నారు. కోవిడ్ పాజిటివ్ వచ్చిన వ్యక్తులు సైతం ఇళ్లలోనే ఉండి రెండు వారాల లాక్‌డౌన్ సమయంలో కోలుకుంటారని గుర్తుచేస్తున్నారు. లాక్‌డౌన్‌తో కొత్త పాజిటివ్ కేసులు తగ్గడంతో పాటు ప్రభుత్వ..ప్రైవేటు ఆసుపత్రులపై భారం తగ్గుతుందని పేర్కొంటున్నారు. లాక్‌డౌన్ తరువాత పాజిటివ్ వచ్చిన వ్యక్తులకు సులభంగా ప్రభుత్వ.. ప్రైవేటులో చికిత్స లభించే అవకాశం లభిస్తుందని వైద్య వర్గాలు వివరిస్తున్నాయి.

అక్రమంగా ఇసుక తరలింపు..

ఆదిలాబాద్ మే 6: జైపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వేలాల గ్రామ శివారులో గల గోదావరినది నుండి రాత్రి సమయంలో అక్రమంగా ఇసుకను తరలిస్తున్న నాలుగు ట్రాక్టర్లను జైపూర్ ఎస్సై రామకృష్ణ తన సిబ్బందితో కలిసి పట్టుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్ధరాత్రి సమయంలో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారని సమాచారం మేరకు దాడి చేసి నాలుగు ట్రాక్టర్లను, నిందితులను పట్టుకున్నట్లు ఆయన తెలిపారు. గూడూరు శ్రీనివాస్, బాలయ్య, మాసినేని రాజు, వేముల తిరుపతిలు పట్టుబడగా వీరిపై కేసు నమోదు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు ఆయన తెలిపారు. ఈ దాడిలో ఏఎస్సై అజీజ్, కానిస్టేబుల్ సుబ్బారావు, మోసిన్ ఉన్నారు.

గ్రామంలో హైపోక్లోరైడ్ ద్రావణం..

ఆదిలాబాద్ మే 6: మండలంలోని గ్రామాల్లో కరోనా కేసులు విజృంభిస్తున్న నేపథ్యంలో ఆయా గ్రామపంచాయితీల్లో కరోనా బారీన పడకుండా గ్రామ వీధుల్లో పెద్దఎత్తున హైపోక్లోరైడ్ ద్రావణాన్ని పిచ్‌కారీ చేస్తున్నారు. పలు గ్రామాల్లో పాజిటీవ్ కేసులు నమోదైన ఇండ్లతో పాటు వీధుల్లో సైతం హైపోక్లోరైడ్ ద్రావణాన్ని పిచ్‌కారీ చేశారు. అలాగే పంచాయితీల్లో మురికి కాల్వలను శుభ్రం చేయించి బ్లీచింగ్ పౌడర్‌ను చల్లడంతో పాటు బోర్‌వెల్‌ను రిపేర్ చేయడంతో వీధి దీపాలకు మరమ్మత్తులు చేయిస్తూ పలు అభివృద్ధి కార్యక్రమాలతో పాటు పల్లె ప్రకృతి వనంలో మొక్కల పెంపకాన్ని పరిశీలించి పలు సూచనలు చేస్తున్నారు. గ్రామాల్లో జరుగుతున్న వ్యవసాయ భూమి అభివృద్ధి పనులను, ఇతర ఈజిఎస్ పనులను, గ్రామాల్లో అభివృద్ధి పనులను సర్పంచులు, కార్యదర్శులు పర్యవేక్షిస్తున్నారు.

ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి కుటుంబానికి మాజీ ఎంపి పొంగులేటి పరామర్శ..

ఖమ్మం, మే 6: పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి సోదరుడు కందాళ జితేందర్ రెడ్డి బుధవారం గుండెపోటుతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు, టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి గురువారం ఉదయం వారి స్వగ్రామం రాజుపాలెం వెళ్లారు. ముందుగా జితేందర్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డిని పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలిపారు

రెమ్‌డెసివిర్ ఇంజెక్షన్ల బ్లాక్ మార్కెట్ - ఆసుపత్రి సిబ్బంది అరెస్ట్

ఖమ్మం, మే 6: విశ్వసనీయ సమాచారం మేరకు టాస్క్ ఫోర్స్ ఏసీపీ రామానుజం ఆధ్వర్యంలో సిఐ వేణు మాధవ్ , ఎస్సై సతీష్ కుమార్ ఆధ్వర్యంలో ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రి చెందిన రెమ్‌డెసివిర్ ఇంజెక్షన్లను బ్లాక్ మార్కెట్ విక్రయిస్తున్న ఆసుపత్రి సిబ్బందిని ఖమ్మం ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి సమీపంలో నిఘా పెట్టి రెమ్‌డెసివిర్ ఇంజెక్షన్లను పట్టుకున్నారు. ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో కోవిడ్ రోగులకు ఉపయోగించాల్సిన (06)రెమ్‌డెసివిర్ ఇంజెక్షన్లను ప్రభుత్వ ఆసుపత్రిలోని స్టాఫ్ నర్స్ మరో ఇద్దరు ఔట్ సోర్స్ ఉద్యోగులను బ్లాక్ మార్కెట్ 38 వేలకు ఇంజెక్షన్ విక్రయిస్తున్న సమయంలో టాస్క్ ఫోర్స్ పోలీసులు అకస్మాత్తుగా దాడి చేసి పట్టుకున్నారు. తదుపరి చట్టపరమైన చర్యల నిమిత్తం ఖమ్మం టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో అప్పగించినట్లు టాస్క్ ఫోర్స్ ఏసీపీ తెలిపారు.

రాజన్న ఆలయంలో కోడె మొక్కులు నిలిపివేత

రాజన్న సిరిసిల్ల:,ఖమ్మం, మే 6: కరోనా తీవ్రత దృష్ట్యా వేములవాడ రాజన్న ఆలయం ఈవో కీలక నిర్ణయం తీసుకున్నారు. రాజన్న ఆలయంలో కొద్ది రోజుల పాటు కోడె మొక్కులను నిలిపివేస్తున్నట్లు ప్రకటించారు. కరోనా ఉధృతి నేపథ్యంలో కోడె మొక్కులు రద్దు చేసినట్లు స్పష్టం చేశారు. తదుపరి ఉత్తర్వులు ఇచ్చే వరకు ఈ నిబంధన అమల్లో ఉంటుందని పేర్కొన్నారు. కరోనా వైరస్ వేగంగా వ్యాప్తిస్తున్న క్రమంలో ఇప్పటికే పలు ఆలయాల్లో దర్శనాలను నిలిపివేశారు.

కొవిడ్ నిబంధనలు ఉల్లంఘన.. 20 కిలోల రసగుల్లలు సీజ్

లక్నో, మే 6: : కొవిడ్ నిబంధనలు ఉల్లంఘిస్తే మనుషులను అరెస్టు చేయాలి కానీ రసగుల్లలను సీజ్ చేయడమేంటని అనుకుంటున్నారా? ఇది నిజమే. ఎందుకంటే ఓ ఇద్దరు వ్యక్తులు రసగుల్లలను పంచి.. కరోనా వ్యాప్తికి కారణమవుతున్నారని భావించి.. ఏకంగా రసగుల్లలనే సీజ్ చేశారు. ఈ ఘటన ఉత్తరప్రదేశ్‌లోని హాపూర్ పోలీసు స్టేషన్ పరిధిలో ఇటీవలే వెలుగు చూసింది.యూపీ పంచాయతీ ఎన్నికల ఫలితాలు వెలువడిన అనంతరం విజయోత్సవ ర్యాలీలు నిర్వహించొద్దని కోర్టు ఆదేశాలు జారీ చేసిన విషయం విదితమే. కానీ ఈ ఆదేశాలను యూపీలోని ఇద్దరు వ్యక్తులు తుంగలో తొక్కారు. యూపీ పంచాయతీ ఎన్నికల ఫలితాలు వెలువడిన అనంతరం తమ అభ్యర్థులు గెలిచారన్న సంతోషంతో.. ఇద్దరు వ్యక్తులు రసగుల్లలను పంచిపెట్టారు. దీంతో అందరూ గుమిగూడారు. కొవిడ్ నిబంధనలు ఉల్లంఘిచారని, అందుకు కారణం రసగుల్లలను పంచడమే అని భావించి 20 కిలోల స్వీట్‌ను సీజ్ చేసి ఇద్దరిని అరెస్టు చేశారు. కేసు దర్యాప్తు కొనసాగుతోంది.

అంతరిక్ష అద్భుతాలను ఆవిష్కరించాలి యువత..!

(07 మే 'జాతీయ అంతరిక్ష దినం' సందర్భంగా)

వైజ్ఞానికశాస్త్రం, సాంకేతికశాస్త్రం, గణితం మరియు ఇంజనీరింగ్ (సైన్స్, టెక్నాలజీ, ఇంజనీరింగ్ మరియు మ్యాథమాటిక్స్, యస్‌టీఈయం) విద్య వైపుకు నేటి యువతను ఆకర్షించి వారిలో వైజ్ఞానిక స్ఫూర్తిని మరియు అమితాసక్తిని రగల్చడానికి ప్రతి ఏటా మే మాసపు తొలి శుక్రవారం, అనగా 07 మే 2021 రోజున 'జాతీయ అంతరిక్ష దినోత్సవం (నేషనల్ స్పేస్ డే)' నిర్వహించుట జరుగుతున్నది. విశ్వంలోని నక్షత్రాలు, గ్రహాలు మరియు ఉపగ్రహాల మధ్య నెలకొన్న అనంత ఖాళీ ప్రదేశాన్ని అంతరిక్షంగా పిలుస్తాం. అంతరిక్ష రహస్యాలను ఛేదించడానికి, అద్భుత ఆవిష్కరణలు చేయడానికి నేటి యువత స్పేస్ టెక్నాలజీని వృత్తిగా ఎంచుకోనుటకు కావలసిన ప్రచారం చేయడం అవసరంగా తోస్తున్నది. సామాన్య జనంలో అంతరిక్షం పట్ల అవగాహన పెంచడానికి, అంతరిక్ష శాస్త్రజ్ఞులను గుర్తించి సముచితంగా సన్మానించడానికి, అంతరిక్షరంగంలో అవకాశాలను తెలుసుకోవడానికి, అంతరిక్ష ప్రయోజనాలను ఆకలింపు చేసుకోవడానికి, యువతను అంతరిక్షశాస్త్రం వైపుకు దృష్టి మరల్చడానికి సంబంధించిన అవగాహన కల్పించే వేదికగా 'జాతీయ అంతరిక్ష దినం' ఉపయోగపడుతుంది. ఎలక్ట్రానిక్ ఉపకరణాలు, కంప్యూటర్లు, కంప్యూటేషన్ పరిజ్ఞానం లాంటి పలు రంగాలు అంతరిక్ష విభాగంలో ప్రధాన భూమికను నిర్వహిస్తాయి. ఇంజనీర్లు, జీవశాస్త్ర నిపుణులు, భౌతికశాస్త్ర నిపుణులను, వైద్యులు, డాటా అనలిస్టులు, ఫొటోగ్రాఫర్లు, వ్యోమగాములు, వాతావరణ శాస్త్రజ్ఞులు లాంటి అనేక రంగాలకు చెందిన నిష్ణాతుల సమ్మిళితంగా అంతరిక్ష పరిశోధనలు జరుగుతాయి.

15 ఆగష్టు 1969న బెంగళూరు ప్రధాన కేంద్రంగా స్థాపించబడిన భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ, ఇస్రో ప్రథమ చైర్మన్‌గా విక్రమ్ సారాభాయ్ సేవలందించారు. ఇస్రో ద్వారా ఇప్పటికీ ఆర్యభట్టా, ఇన్సాట్, జిసాట్-9, యస్ఆర్ఈ-1, ఆర్‌వియల్, చంద్రయాన్, జియస్‌యల్‌వి, 104 ఉపగ్రహాలను కక్ష్యలో ఒకే పియస్‌యల్‌వి ద్వారా మిషన్ ద్వారా ప్రవేశ పెట్టడం, ఐఆర్‌యన్‌యస్‌యస్, మంగళ్‌యాన్, గగన్‌యాన్, శుక్రయాన్ లాంటి పలు ప్రధాన విజయాలు నమోదు చేసుకుంది. ఇస్రో ప్రధాన బలాలుగా శ్రీహరికోట - సతీష్ ధవన్ స్పేస్ సెంటర్, తుంబ - రాకెట్ లాంచింగ్ స్టేషన్ లాంటి అత్యాధునిక కేంద్రాలు విశేష సేవలను అందిస్తున్నాయి. కె శివన్ చైర్మన్‌గా పని చేస్తున్న ఇస్రో వార్షిక బడ్జెట్ 13,949 కోట్లు మరియు 17,099 ఉద్యోగులతో భారత ప్రభుత్వ అంతరిక్ష విభాగం పరిధిలో తన సేవలను విస్తరిస్తున్నది. ప్రపంచంలో ఉపగ్రహ ప్రయోగ సామర్థ్యం పూర్తిగా ఉన్న ప్రభుత్వ అంతరిక్ష సంస్థల్లో మన ఇస్రో కూడా పేరొందడం హర్షదాయకం.

అంతరిక్షం ఎలాంటి అణుపరమాణువులు లేకుండా ఖాళీగా ఉంటుంది. పర్యావరణ పరిస్థితులు మరియు గాలి ఉండని కారణంగా నిశ్శబ్దంగా, ధ్వని తరంగాలు ప్రయానించలేని స్థితి నెలకొంటుంది. కావున వ్యోమగాములకు నేరుగా మాట్లాడుకునే అవకాశం ఉండదు. కావున రేడియో ద్వారా మాత్రమే మాట్లాడుకుంటూ సమాచార వితరణ చేసుకుంటారు. సౌర కుటుంబంలో 'శుక్రుడు (వీనస్)' అత్యంత వేడి గ్రహంగా, సూర్యుడికి అతిసమీప గ్రహంగా 'బుధుడు (మెర్క్యూరీ)', ఎరుపు గ్రహం 'అంగారకుడ (మార్స్)' లాంటి పలు అద్భుత రహస్యాలు అంతరిక్షంలో దాగి ఉన్నాయి. అంతరిక్షంలో బిలియన్ల కొద్ది గలాక్సీలు ఉన్నాయని, సౌరకుటుంబం కలిగిన పాలపుంత గెలాక్సీలో 200-400 బిలియన్ల నక్షత్రాలు ఉన్నాయని అంచనా వేశారు. అతి పురాతన కాలం నుంచే ఖగోళశాస్త్ర పరిశోధనలకు నిపుణులు ఆసక్తి చూపుతూనే ఉన్నారు. అంతరిక్షంలో పలు రకాలైన వికిరణాలు, సౌరకుటుంబం ఏర్పడినప్పుడు మిగిలిన పెద్ద పెద్ద శిథిలాల నుండి ఉల్కలు, తోకచుక్కలు మరియు గ్రహశకలాలు విసిరేసినట్లుగా ఉంటాయి.

గత 6 దశాబ్దాలుగా అంతరిక్ష అంతరంగాన్ని అర్థం చేసుకోవడానికి విశేష పరిశోధనలు జరుగుతున్నాయి. 07 మే రోజున నిర్వహించే వేడుకల్లో భాగంగా అంతరిక్ష విభాగం సౌజన్యంతో నేటి నవ్యసమాజంలోని విద్యార్థులు, ఉపాధ్యాయులు, పౌరసమాజం కలిసి పలు అంతరిక్ష వైజ్ఞానిక ప్రదర్శనలు నిర్వహించుట జరుగుతుంది. నమూన రాకెట్ల ప్రయోగం, అంతరిక్ష స్టేషన్ల అవగాహన, సౌరమండల అవగాహన, మానవ రహిత/సహిత మిషన్ల పరిజ్ఞానం, ప్లానిటోరియం సందర్శనలు, అంతరిక్ష చలనచిత్రాలు, అంతరిక్ష మ్యూజియం సందర్శనలు, అంతరిక్ష ప్రయోగాలకు సంబంధించిన వీడియోల ప్రదర్శన, అంతరిక్షశాస్త్ర మౌళిక సూత్రాలను తెలుసుకునే ప్రయత్నం చేయడం లాంటి కార్యక్రమాలు చేపట్టాలి. ఖగోళ రహస్యాలను బయట పెట్టడం మరియు అంతరిక్ష పరిజ్ఞానాన్ని మానవాళి శ్రేయస్సుకు వాడుకోవడం నిరంతరంగా జరుగుతున్నది. తొలి మానవ నిర్మిత అంతరిక్ష నౌక 'స్పుత్నిక్-1' ప్రయోగంతో (భూమి చుట్టు కక్ష్యలో మూడు వారాలు తిరగడం జరిగింది) మొ?దలైన అంతరిక్షయానం నేడు గ్రహాలు/ఉపగ్రహాలను చేరడం, కృత్రిమ ఉపగ్రహాలను ప్రయోగించడం లాంటి అనేక అద్భుతాలను సుసాధ్యం చేసింది. 1969లో నీల్ ఆర్మస్ట్రాంగ్ మరియు బజ్ ఆల్డ్రిన్‌లు తొలిసారి 'అపోలో-11' యాత్రలో చంద్రమండలంపై కాలు మోపడమనే అసాధ్యాన్ని సుసాధ్యం చేసి, అంతరిక్షశాస్త్రపు మరో కోణాన్ని పరిచయం చేసింది. 1997లో 'లాకహీడ్ మార్టిన్' చొరవతో ప్రాంతమైన 'జాతీయ అంతరిక్ష దినం' వేడుకలు తదనంతర కాలంలో ప్రముఖ వ్యోమగామి 'జాన్ గ్లెన్' ప్రమేయంతో 'అంతరిక్ష అంతరిక్ష దినం'గా కూడా పాటించుట జరుగుతున్నది. అంతుచిక్కని అనంత అంతరిక్ష రహస్యాలను ఆవిష్కరిస్తూ మానవాళి సరళ జీవన విధానానికి పునాదులు వేస్తూ, గ్రహాలు/ఉపగ్రహాల మీద మానవ నివాసయోగ్య ప్రదేశాల అన్వేషణలో సఫలీకృతం కావాలని ఆశిద్దాం.

- డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

కరోనాతో మాజీ క్రికెటర్ కన్నుమూత

ఢిల్లీ, మే 6: : దేశంలో కరోనా మహమ్మారి విజృంభణ కొనసాగుతోంది. కరోనా సెకండ్ వేవ్‌లో చాలా మందిప్రాణాలు కోల్పోతున్నారు. కొవిడ్‌తో రాజస్థాన్ మాజీ స్పిన్నర్ వివేక్ యాదవ్(36) కన్నుమూశారు.

గత కొన్నేండ్లుగా క్యాన్సర్‌తో బాధపడుతున్న యాదవ్ ఇటీవల కరోనా బారినపడ్డారు. చికిత్స కోసం జైపూర్‌లోని ఓ ఆస్పత్రిలో చేరారు. పరిస్థితి విషమించడంతో చికిత్స పొందుతూనే ఆయన తుది శ్వాసవిడిచారు. యాదవ్‌కు భార్య, కుమార్తె ఉన్నారు. రంజీ ట్రోఫీ నెగ్గిన జట్టులో వివేక్ సభ్యుడు.

'రాజస్థాన్ రంజీ ప్లేయర్, ప్రియమైన స్నేహితుడు వివేక్ యాదవ్ ఇకలేరు. ఆయన ఆత్మకు శాంతిచేకూరాలని ప్రార్థిస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలుపుతున్నానంటూ'భారత మాజీ ఓపెనర్ ఆకాశ్‌చోప్రా ట్వీట్ చేశాడు.

జగన్ ప్రభుత్వంపై వైసీపీ నేతల అసంతృప్తి

అమలాపురం, మే 6: కరోనా వైరస్ నియంత్రణ విషయంలో సీఎం జగన్ చేతులెత్తేశారని వైసీపీ ముఖ్య నేతలు మాట్లాడుకునే వీడియో ఒకటి సంచలనంగా మారింది. రాజమండ్రిలో ఆకుల సత్యనారాయణ ఇంట్లో ఎంపీలు పిల్లి సుభాష్ చంద్రబోస్, మార్గాని భరత్ సమావేశమయ్యారు. కరోనాతో చనిపోయిన వారిని తీసుకెళాలంటే రూ.30 వేల నుంచి 50 వేలు, దహన సంస్కారాలకు రూ.15 వేలు తీసుకుంటున్నారని ఆకుల సత్యనారాయణ అన్నారు. ప్రభుత్వం చర్యలు తీసుకోకపోవడం వల్ల పేద ప్రజలు ఇబ్బంది పడుతున్నారని వాపోయారు. సీఎం జగన్ 'ఇప్పుడేం చేశారు బొక్క' అని పిల్లి సుభాష్ చంద్రబోస్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఓ ఛానల్‌లో ప్రసారమైన ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

పేద ప్రజల "ఊపిరి" డాక్టర్ అబ్దుల్ వసీం

-ఓవైపు రమజాన్ ఉపవాసాలు పాటిస్తూ..మరోవైపు కోవిడ్ రోగులకు అలుపెరుగకుండా సేవలు
-జిల్లా ప్రధాన ఆసుపత్రిలో కోవిడ్ ప్రత్యేక అధికారిగా విధులు
-మంత్రి, కలెక్టర్ చే..ఉత్తమ సేవలకు..విశిష్ట పురస్కారం అందుకున్న అబ్దుల్ వసీం

రాజన్న సిరిసిల్ల:,ఖమ్మం, మే 6: ప్రస్తుతం కోవిడ్ రెండోదశ స్ట్రెయిన్ ఉగ్రరూపం దాల్చి విలయతాండవం చేస్తూ..రోజుకు వందల సంఖ్యలో మహమ్మారి బారినపడి పేద ప్రజలు అవస్థలు పడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో చేరుతున్న రోగులకు ఓవైపు రమజాన్ ఉపవాస దీక్షలు పాటిస్తూనే..మరోవైపు అలుపెరుగకుండా వారికి వైద్య సేవలు అందిస్తూ పేద ప్రజల పాలిట "ఊపిరి"గా మారిన యువ పల్మనాలజిస్ట్ (శ్వాసకోస) డాక్టర్ మహమ్మద్ అబ్దుల్ వసీం పై ప్రత్యేక కథనం....

తండ్రి అడుగుజాడల్లో..

అప్పట్లో నగరంలో సుప్రసిద్ధ యునానీ ఎండి వైద్యుడిగా పేరుగాంచిన డాక్టర్ ఎం ఏ రహీం కుమారుడైన అబ్దుల్ వసీం చిన్ననాటి నుంచి తన తండ్రిలా వైద్యుడై పేద ప్రజల నాడీ పట్టాలని లక్ష్యాన్ని ఎంచుకొన్నాడు. తల్లి డాక్టర్ అక్తర్ సుల్తాన జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కావడంతో తల్లిదండ్రుల ప్రోత్సాహంతో ఇంటర్ వరకు కరీంనగర్ లో చదివి, గాంధీ మెడికల్ కళశాల నుంచి ఎంబీబీఎస్ పూర్తి చేశారు. భాస్కర్ మెడికల్ కళశాల నుంచి ఎండి పల్మనాలజిస్ట్ పూర్తి చేసి, 2018లో హైదరాబాద్ లోని ఎర్రగడ్డ ఛాతీ ఆసుపత్రిలో ప్రభుత్వ వైద్యుడిగా ఉద్యోగం లో చేరారు. 2019లో టీబీ నోడల్ అధికారిగా కరీంనగర్ కు బదిలీపై వచ్చారు. అనంతరం 2020లో కరోనా ఉధృతి కారణంగా సర్కార్ దవాఖానలో కరీంనగర్ జిల్లా కోవిడ్ నోడల్ అధికారిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. కరోనా మహమ్మారి సోకిన కారణంగా ప్రజలు శ్వాస తీసుకోవడం ఇబ్బంది కరంగా మారిన నేపథ్యంలో ఊపిరితిత్తుల డాక్టర్ గా రాత్రి పగలు తేడా లేకుండా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో సేవలందిస్తున్నారు. ఓవైపు ప్రభుత్వ పెద్దలు, జిల్లా ఉన్నతాధికారులతో కోవిడ్ నివారణకు జరిగే రివ్యూ మీటింగ్ లకు హాజరవుతూనే..జిల్లా అంతటా పర్యటిస్తూ కోవిడ్ రోగులకు వైద్య సేవలను పర్యవేక్షిస్తున్నారు. 2021 జనవరి 26న జిల్లా మంత్రి గంగుల కమలాకర్, కలెక్టర్ శశాంక చేతులు మీదుగా డాక్టర్ అబ్దుల్ వసీం అందించిన సేవలకు ఉత్తమ వైద్యుడి అవార్డు లభించింది.

అలుపెరుగని వృత్తి నిబద్ధత..

ఎవరికైనా కోవిడ్ వచ్చిందంటే అటువైపు కన్నెత్తి చూడకుండా ఏదైనా సహాయం అందించమంటారాని ఫోన్లు బ్లాక్ చేయండం లేదా ఎత్తక పోవడం చేస్తున్న ఈ విపత్కర పరిస్థితుల్లో, తన ప్రాణాలను సైతం పణంగా పెట్టి, కుటుంబాలకు దూరమై, ఉమ్మడి జిల్లా నలుమూలల నుండి కరీంనగర్ జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రికి వచ్చే అభాగ్యులకు అండగా, ఇండ్లల్లో గంజి నీళ్లు తాగి బ్రతుకుతూ, జేబులో చిల్లీ గవ్వలేని నిరుపేదల పాలిట ఆపద్బాంధవుడిగా మారిన యువ వైద్యుడు అబ్దుల్ వసీం ఆదర్శప్రాయుడు.

ఐటీబీపీ ఆసుపత్రిలో ఆక్సిజన్ ప్లాంట్ ప్రారంభించిన ఇటలీ రాయబారి

లక్నో, మే 6: : దేశరాజధాని ఢిల్లీకి సమీపంలో ఉన్న ఉత్తరప్రదేశ్ గ్రేటర్ నోయిడాలో ఐటీబీపీ రెఫరల్ ఆసుపత్రిలో కొత్తగా ఏర్పాటు చేసిన ఆక్సిజన్ ప్లాంట్‌ను భారత్‌లోని ఇటలీ రాయబారి విన్సెంజో డి లూకా గురువారం ప్రారంభించారు. ఐటీబీపీ, ఇటలీ బృందం కలిసి 48 గంటలపాటు శ్రమించడంతో ఈ ఆక్సిజన్ ఉత్పత్తి యంత్రం వినియోగంలోకి వచ్చిందని తెలిపారు. ఈ ప్లాంట్ ద్వారా ఒకేసారి వంద పడకలకు ఆక్సిజన్‌ను సరఫరా చేయవచ్చని చెప్పారు. ఇటలీ, భారత్ స్నేహం, సంఘీభావంతో కలిసి పని చేస్తాయనడానికి ఇది సంకేతమని కొనియాడారు.

కరోనా సెకండ్ వేవ్ దేశాన్ని అతలాకుతలం చేస్తున్నది. రోజువారీ కరోనా కేసుల సంఖ్య నాలుగు లక్షలు, మరణాలు నాలుగు వేలు దాటాయి. దేశవ్యాప్తంగా ఆసుపత్రులన్నీ కరోనా రోగులతో నిండిపోతున్నాయి. దీంతో ఆక్సిజన్, అత్యవసర మందులకు కొరత ఏర్పడింది. వీటి కొరతతో కరోనా రోగులు మరణిస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రపంచ దేశాలు భారత్‌కు బాసటగా నిలిచాయి. ఆక్సిజన్ ప్లాంట్లు, సిలిండర్లు, కాన్సన్‌ట్రేటర్లు, ఔషధాలను అందజేస్తున్నాయి. ఇందులో భాగంగా ఇటలీ సమకూర్చిన మొబైల్ ఆక్సిజన్ ప్లాంట్‌ను నోయిడాలోని ఐటీబీపీ రెఫరల్ ఆసుపత్రిలో ఏర్పాటు చేశారు.

భారత్ నుంచి రాకపోకలపై నిషేధం విధించిన శ్రీలంక

హైదరాబాద్ , మే 6: భారత్‌లో కరోనా పాజిటివ్ కేసులు పెరుగుతుండటంతో ఇప్పటికే పలు దేశాలు భారత్ నుంచి వచ్చే విమాన రాకపోకలపై ఆంక్షలు విధిస్తున్నాయి. ఇప్పటికే యూకే, యూఏఈ, ఆస్ట్రేలియా, సింగపూర్ దేశాలు భారత్ నుంచి వచ్చే విమానాలపై నిషేధం విధించగా, తాజాగా ఆ జాబితాలో పొరుగునే ఉన్న శ్రీలంక కూడా చేరింది. భారత్ నుంచి తమ దేశానికి వచ్చే విమానాలపై నిషేధం తక్షణమే అమల్లోకి వస్తుందని శ్రీలంక ప్రకటిం చింది. భారత్ నుంచి వచ్చే ప్రయాణికులు శ్రీలంకలో దిగేందుకు ఇకపై అనుమతించబోమని శ్రీలంక పౌర విమానయాన సంస్థ స్పష్టం చేసింది. భారత్ లో కరోనా విలయం సృష్టిస్తున్న నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. కాగా శ్రీలంకలో గత 5 రోజులుగా 2 వేల వరకు కొత్త కరోనా కేసులు నమోదవుతుండటం గమనార్హం.

ఎంజీఎంను ఆకస్మికంగా సందర్శించిన మంత్రి ఎర్రబెల్లి

వరంగల్, మే 6: : కొవిడ్ బాధితులకు మెరుగైన చికిత్స అందించడానికి వరంగల్‌లోని మహాత్మాగాంధీ మెమోరియల్ దవాఖాన(ఎంజీఎం)లో 800 పడుకలను ప్రత్యేకంగా కొవిడ్ బాధితుల కోసం కేటాయించాం. అందులో 650 పడుకలకు ఆక్సిజన్ సౌకర్యం ఉందని పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు తెలిపారు. ఎంజీఎం హాస్పిటల్‌ను ఆయన గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కొవిడ్ రోగులకు అందిస్తున్న చికిత్సను పరిశీలించారు.

కొవిడ్ బాధితులో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రోగులకు మెరుగైన చికిత్స అందించి ప్రాణాపాయం లేకుండా చూడాలని వైద్యులను కోరారు. అనంతరం మీడియాతో ఆయన మాట్లాడుతూ.. ఎంజీఎంను ప్రత్యేకంగా కొవిడ్ బాధితుల కోసం కేటాయించామన్నారు. రోగుల చికిత్స కోసం కావాల్సిన మందులు, ఆక్సిజన్, నిల్వలు ఉన్నాయని మంత్రి చెప్పారు.

రెమిడిసివేర్ ఇంజక్షన్లు తెప్పిస్తున్నామని, కోవిడ్ బాధితులను ఎంజీఎంలో చికిత్స కోసం చేర్పించాలని కోరారు. డాక్టర్లు, పారామెడికల్ సిబ్బంది, పారిశుధ్య కార్మికులు నిస్వార్థంతో పనిచేస్తున్నారని మంత్రి ప్రశంసించారు. ఎంజీఎంలో కొవిడ్ చికిత్స కోసం చేరిన కొందరు రోగులు డాక్టర్ల నిర్లక్ష్యం వల్ల చనిపోతున్నారని చేస్తున్న ప్రచారంలో నిజం లేదన్నారు.

ఎంజీఎంలో అందరికీ ఉచితంగా మెరుగైన చికిత్స అందుతుందన్నారు.ప్రైవేటు దవాఖాన యాజమాన్యాలు కొవిడ్ చికిత్స కోసం అధిక ఫీజులు వసూలు చేస్తున్నారన్న విషయం తమ దృష్టికి వచ్చిందన్నారు.

ప్రైవేటు హాస్పిటల్స్‌లో వసూలు చేస్తున్న ఫీజులు, వైద్య సదుపాయాలను ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేస్తూ సమన్వయం చేయడానికి ఉమ్మడి వరంగల్ జిల్లాకు ఓ సీనియర్ ఐఏఎస్ అధికారిని నియమిస్తున్నట్లు మంత్రి చెప్పారు.

అమెజాన్ సహకారంతో బాలవికాస స్వచ్ఛంద సంస్థ 25 ఆక్సిజన్ కాన్సంట్రేటర్లను మంత్రి సమక్షంలో ఎంజీఎం దవాఖానకు అందజేశారు.

ఈ విపత్కర పరిస్థితిలో రాష్ట్రానికి 100 ఆక్సిజన్ కాన్సంట్రేటర్ల అందించేందుకు ముందుకు వచ్చిన బాలవికాస సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శౌరీరెడ్డిని మంత్రి అభినంధించారు.

పాలకుర్తి ప్రభుత్వ దవాఖానలో కొవిడ్ కేర్ సెంటర్ ప్రారంభం

జనగామ, మే 6: : కొవిడ్ బాధితులకు మెరుగైన చికిత్స అందించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. గురువారం పాలకుర్తి మండల కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానలో కొవిడ్ చికిత్స కోసం కొవిడ్ కేర్ సెంటర్‌ను మంత్రి ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..దేశంలో కొవిడ్ సెకండ్ వేవ్ విపరీతంగా పెరిగిపోతుందన్నారు. అందుకు ప్రజలు ముందస్తు జాగ్రత్తలు పాటించి, కరోనా వ్యాప్తి నివారించాలని పిలుపునిచ్చారు. కరోనా బాధితులకు మెరుగైన చికిత్స అందించడానికి అవసరమైన రెమిడె సివీర్ ఇంజక్షన్లు, మందుల సరఫరాతో పాటు ఆక్సిజన్‌ను అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు.కొవిడ్ బారినపడ్డ బాధితుల కోసం పాలకుర్తి నియోజకవర్గం కేంద్రంలోని సోషల్ వెల్ఫేర్ స్కూళ్లో ప్రత్యేకంగా 100 బెడ్స్‌తో ఐసోలేషన్ సెంటర్‌ను ప్రారంభించామని తెలిపారు. ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి సూచించారు.కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ అమిజ్ అహ్మద్, జిల్లా వైద్యాధికారి మహేందర్, జిల్లా పంచాయతీ అధికారి రంగాచారి తదితరులు పాల్గొన్నారు.

కరోనా వ్యాక్సినేషన్ తీరుపై ఈనెల 8న టీడీపీ నిరసనలు

అమలాపురం, మే 6: ఏపీలో కరోనా వ్యాక్సినేషన్ తీరుపై టీడీపీ అధినేత చంద్రబాబు అసంతృప్తి వ్యక్తం చేశారు. పార్టీ ముఖ్యనేతలతో చంద్రబాబు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ నెల 8న రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు తెలపాలని చంద్రబాబు పిలుపునిచ్చారు. టీకాలు వేయండి? ప్రాణాలు కాపాడండి అనే నినాదాలతో నిరసనలు చేపట్టాలని సూచించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, దేశంలో కరోనా అధికంగా ఉన్న 33 జిల్లాల్లో 7 జిల్లాలు ఏపీలోనే ఉన్నాయని అన్నారు. వ్యాక్సిన్ తప్ప కరోనా నియంత్రణకు మరో మార్గం లేదని స్పష్టం చేశారు. కానీ ఏపీ ప్రభుత్వం 13 లక్షల వ్యాక్సిన్ డోసులకు ఆర్డర్ ఇచ్చిందని ఆరోపించారు. అటు చంద్రన్న బీమా ఉంటే కరోనా మృతుల కుటుంబాలకు రూ.10 లక్షలు వచ్చేవని తెలిపారు.

పదోన్నతితో బాధ్యత పెరుగుతుంది జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే

-ఇన్స్‌పెక్టర్ ఆఫ్ పోలీస్‌గా పదోన్నతి పొందిన రవిని సత్కరించిన జిల్లా ఎస్పీ

రాజన్న సిరిసిల్ల ,ఖమ్మం, మే 6 (నేటినిజం ప్రతినిధి):: పదోన్నతి తో ఉద్యోగ బాధ్యత మరింత పెరుగుతుందని ,ఇక్కడ పనిచేసిన సిబ్బందితో సమన్వయంతో కలిసికట్టుగా పనిచేస్తేనే అద్భుత విజయాలు సాధిస్తామని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే అన్నారు. గురువారంముస్తాబద్ పోలీస్ స్టేషల్ ఎస్.ఐ గా విధుల నిర్వర్తింస్తూ సి.ఐ గా పదోన్నతి పొంది ఏ సి.బి కి బదిలీ పై వెళ్తున్న నీలం రవి ని జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే తో పాటు సిబ్బందిశాలువా కప్పి ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఎస్పీ రాహుల్ హెగ్డే మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో రాజీ పడకుండా ప్రజలు మెచ్చుకునేలా పనితీరు ఉండాలని సూచించారు .మన పనితీరుతోనే పోలీస్ శాఖ ప్రతిష్ట, గౌరవం ముడిపడి ఉన్నాయనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని ఎస్పీ తెలిపారు.ఈ కార్యక్రమంలో సిరిసిల్ల డీఎస్పీ చంద్రశేఖర్ ,సి.ఐ లు ఉపేందర్, మోగిలి,సర్వర్ ,ఎస్.ఐ లు వెంకటకృష్ణ,సౌమ్య,పరుశురాం పోలీస్ స్టేషన్ సిబ్బందిపాల్గొన్నారు.

కరోనాను కట్టడి చేయడంలో విఫలమైన ప్రభుత్వాలు

-వేములవాడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆది శ్రీనివాస్

రాజన్న సిరిసిల్ల ,ఖమ్మం, మే 6 (నేటినిజం ప్రతినిధి):: మహమ్మారిని కరోనా ను కట్టడి చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని కాంగ్రెస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి ఆది శ్రీనివాస్ అన్నారు, గురువారం చందుర్తి మండలంలో ఇటీవల కరోనా తో మృతిచెందిన కుటుంబాలను గురువారం ఆయన పరామర్శించారు, ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్రంలో కరోనా విలయతాండవం చేస్తుంటే ప్రభుత్వం లాక్ డౌన్ విధించమని చెప్పడం ఎంతవరకు సమంజసమన్నారు, ప్రభుత్వ వైద్యశాలలో ఓవైపు కరోనా కిట్ల కొరత మరోవైపు వ్యాక్సిన్ కొరత నెలకొందన్నారు, ప్రభుత్వ నిర్లక్ష్యంతో చాలా మంది కోవిడ్ తో మృత్యువాత పడుతున్నారన్నారు, ప్రభుత్వ వైద్యశాలలో బెడ్లు దొరకక పోవడంతో పాటు ఆక్సి జన్ లు దొరకక ఇబ్బంది పడుతున్నారన్నారు, రాష్ట్రంలో కరోనా విజృంభిస్తున్న నేపథ్యంలో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రిని భర్తరఫ్ చేయడం ఎంత వరకు సమంజసమన్నారు, కరోనా తో మృతి చెందిన కుటుంబాలకు రూపాయలు 10 లక్షల ఎక్స్గ్రేషియా చెల్లించాలన్నారు,ఆలాగే కరోనా ను ఆరోగ్య శ్రీలో చేర్చి వైద్యం కోసం బిల్లులు వారికి తిరిగి డబ్బులు చెల్లించాలని డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ నాగం కుమార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చింతపంటి రామస్వామి, నాయకులు గొట్టే ప్రభాకర్,పులి సత్యం గౌడ్,బొజ్జ మల్లేశం,శ్రీధరరావు, చంటి ప్రసాద్, కాసర్ల శ్రీనివాస్ రెడ్డి, అంచె శ్రీహరి రెడ్డి, మర్రిమల్లేశం,మల్లారపు రాజయ్య తదితరులు పాల్గొన్నారు,

బెంగాల్‌లో ఎవరైనా సురక్షితంగా ఉండగలరా?- ప్రకాష్ జవదేకర్

న్యూఢిల్లీ, మే 6: : ఒక కేంద్ర మంత్రికే రక్షణ లేకపోతే బెంగాల్‌లో ఎవరైనా సురక్షితంగా ఉండగలరా అని కేంద్ర మంత్రి ప్రకాష్ జవదేకర్ ప్రశ్నించారు. పశ్చిమ బెంగాల్‌లో కేంద్ర మంత్రి వీ మురళీధరన్ కాన్వాయ్‌పై స్థానికులు రాళ్లు, కర్రలతో దాడి చేసిన ఘటనను ఆయన ఖండించారు. ఇది రాష్ట్రం ప్రేరేపిస్తున్న హింస అని ఆరోపించారు. నిందితులను చట్టం ద్వారా శిక్షించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ప్రకాష్ జవదేకర్ డిమాండ్ చేశారు.

మరోవైపు వెస్ట్ మిడ్నాపూర్ పంచ్‌కుడిలో గురువారం తన కాన్వాయ్‌పై జరిగిన దాడిలో వ్యక్తిగత సిబ్బందికి గాయాలయ్యాయని కేంద్ర మంత్రి మురళీధరన్ ట్వీట్ చేశారు. టీఎంసీ కార్యకర్తలే ఈ దాడికి పాల్పడ్డారని ఆయన ఆరోపించారు. కాగా, మురళీధరన్ ప్రయాణిస్తున్న కారు ఈ దాడిలో ధ్వంసమైంది. దీంతో తన పర్యటనను ఆయన రద్దు చేసుకున్నారు.

జూన్ 1న నైరుతి రుతుపవనాల ఆగమనం

హైదరాబాద్ , మే 6: నైరుతి రుతుపవనాల ఆగమనంపై భారత వాతావరణ శాఖ (ఎఓఆ) శుభవార్త చెప్పింది. సాధారణ రీతిలోనే జూన్ 1న నైరుతి రుతుపవనాలు కేరళ తీరాన్ని తాకనున్నాయని తెలిపింది. భారత వాతావరణ శాఖ ప్రకటనపై కేంద్ర భూ విజ్ఞాన మంత్రిత్వ శాఖ కార్యదర్శి మాధవన్ రాజీవన్ స్పందించారు.

నైరుతి రుతుపవనాలు సకాలంలో వస్తున్నాయని, జూన్ 1న కేరళను తాకి, ఆపై దేశంలో ప్రవేశిస్తాయని తెలిపారు. ఇది ముందస్తు సూచన అని వివరించారు. అధికారికంగా ఈ నెల 15న ప్రకటన ఉంటుందని, దేశవ్యాప్తంగా నైరుతి రుతుపవనాల కారణంగా నమోదయ్యే వర్షపాతం వివరాలపై ఈనెల 31న అప్ డేట్ ఉంటుందని పేర్కొన్నారు.

Printed, Published and owned by VEENADAS,at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telangana.Published at SRT-74,Jawahar